
అనుదినం.. జనస్వరం
నిజామాబాద్-కామారెడ్డి
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
04 పేజీలు
ఆదివారం 14 ఏప్రిల్ 2024



అంబేద్కర్ 133వ జయంతి
పురస్కరించుకొని
నవతెలంగాణ
ప్రత్యేక సంచిక

ఎస్సీ వర్గీకరణ పేరిట మోసం

- బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్తాం
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్న

2లో..



పీడిత ప్రజల ఆశాజ్యోతి

- నేడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి
- వేడుకలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-నిజామాబాద్



భారతదేశంలో వేళ్లూనుకున్న కుల వ్యవస్థ, అంటరానితనం, వివక్షపై అసామాన్య పోరు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. వాడవాడలా అంబేద్కర్ విగ్రహాలను ముస్తాబు చేశారు. భారత రాజ్యాంగ సృష్టికర్త, పేదల, బడుగుల, అట్టడుగ వర్గాల ఉన్నతికి తన జీవితాంతం పాటుపడిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి నేడు. దళిత మహర్ కుటుంబంలో జన్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్.. చిన్నప్పటి నుంచి వివక్షను ఎదుర్కొన్నాడు. విద్యాభ్యాసంలో అంటరానితనం చవిచూశారు. కానీ ఏనాడూ తన లక్ష్య సాధనలో వెనక్కు తగ్గకుండా భారతదేశ న్యాయశాఖ మంత్రిగా ఎదిగారు. భారత రాజ్యాంగాన్ని సృష్టించి ఈ జాతికి అంకితం చేశారు.

భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ జననం ఏప్రిల్ 14, 1891, మోవ్ గ్రామంలో జరిగింది. అయితే మహర్ కులంలో జన్మించినందుకు అంబేద్కర్‌ను అంటరానివానిగా ముద్రించి తీవ్రమైన వివక్ష చూపారు. కానీ 1907లో భీంరావు బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. తరువాత 1913లో బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్‌లో పట్టభద్రులయ్యారు. ఆ సమయంలోనే అంబేద్కర్ తండ్రి మరణించారు. చాలా విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పటికీ.. కొలంబియా విశ్వవిద్యాలయంలో తదుపరి చదువుల కోసం యూఎస్‌ఏ వెళ్లాలని నిర్ణయించు కున్నారు. బరోడా మహారాజ్ బరోడా (ప్రస్తుతం వడోదర) గైక్వార్ (పాలకుడు)చే స్కాలర్‌షిప్ అందుకున్నాడు. 1913 నుంచి 1917 వరకు, 1920-23 వరకు యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్, జర్మనీలోని విశ్వవిద్యాలయాలలో ఉన్నతాభ్యాసం పూర్తి చేశారు.

1923లో ఏప్రిల్‌లో తిరిగి భారతదేశానికి వచ్చిన తరువాత అంటరాని-అణగారిన వర్గాల తరపున అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. ఈ యేడాదిలోనే అణగారిన వర్గాల్లో విద్య-సంస్కృతి వ్యాప్తి చేయడం, ఆర్థిక స్థితిని మెరుగుపరచడం కోసం ఏకంగా 'బహిష్కృత్ హితకారిణి సభ(బహిష్కృత సంక్షేమ సంఘం)ని స్థాపించారు. ఇక బీఆర్ అంబేద్కర్ పోరాటంలో ముఖ్యమైనది 1927లో చౌదర్ ట్యాంక్ వద్ద మహాద్ మార్చ్‌కు నాయకత్వం వహించారు. ఇది కుల వ్యతిరేక, అర్చకుల వ్యతిరేక ఉద్యమానికి నాంది పలికింది. 1930లో డాక్టర్ అంబేద్కర్ నాసిక్‌లోని కాలరామ్ ఆలయంలో ప్రారంభించిన ఆలయ ప్రవేశ ఉద్యమం మానవ హక్కులు- సామాజిక న్యాయం కోసం పోరాటంలో ఒక మైలురాయిగా నిలిచింది. మిగతా 2లో..

కమిటీల పేరుతో మోడీ కాలయాపన

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.భాగయ్య

నవతెలంగాణ-కామారెడ్డి



ఎమ్మార్పీఎస్ ఏర్పడింది ఎస్సీ వర్గీకరణ కోసం అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్, బాగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటినుండి ఇప్పటివరకు అన్ని రాజకీయ పార్టీలు తమకు హామీ ఇస్తూ మోసం చేస్తూనే ఉన్నాయనీ, మోడీ అయిదుగురు మంత్రులతో కమిటీని వేసి ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఇప్పటివరకు ఎలాంటి కమిటీని వేయలేదు. ఎస్సీ వర్గీకరణ దిశగా అడుగులు పడలేదని తెలిపారు. ప్రస్తుతం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశాము. ఈ కొత్త ప్రభుత్వంలోనైనా తమ ఎస్సీ వర్గీకరణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరుతున్నాము.

ఎక్కడ అన్యాయం జరిగినా ముందుంటాం

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఎక్కడ అన్యాయం జరిగినా తమ ఎంఆర్పిఎస్ పార్టీ ముందుండి పోరాడుతుందని ఇక్కడ ఎవరికి అన్యాయం జరిగినా బాధితుల పక్షాన పోరాడుతామని తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఒక దళిత మహిళను లోబరచుకొని ఆ మహిళను మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయించి జైలుకు పంపించినట్టు తెలిపారు.

భారత రాజ్యాంగంపై మోడీ ప్రభుత్వం దాడి

- ఎంపీపీ పస్క నర్సయ్య

నవతెలంగాణ-ఆర్మూర్



భారత రాజ్యాంగంపై మోడీ ప్రభుత్వం ప్రత్యక్షంగా పరోక్షంగా భావజాల పరంగా ఏకకాలంలో దాడి చేస్తుందని ఎంపీపీ పస్కా నర్సయ్య అన్నారు. నేడు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నవ తెలంగాణతో మాట్లాడుతూ.. అంబేద్కర్ అందరి వారని, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని, అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగాన్ని కొందరు రిజర్వేషన్ల దృష్టితో మాత్రమే చూస్తున్నారని అన్నారు. కానీ అన్ని రకాల హక్కుల సమానంగా జీవించే హక్కులను సైతం అందించిందని తెలిపారు. రాజ్యాంగం రద్దు అయితే ఇవి అన్ని కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. ఆర్థిక సామాజిక అసమానతలు మరింతగా పెరుగుతాయని తెలిపారు.

దేశ స్వాతంత్రోద్యమంలో పలుపంచుకోని వారు ఈరోజు నిజమైన దేశభక్తులుగా చలామణి అవుతున్నారని అన్నారు. వారికి వారు స్వయంప్రకటిత దేశభక్తులుగా ప్రకటించుకొని ప్రచారం చేసుకుంటున్నారన్నారు. మతాన్ని, రాజకీయానికి జోడించి మత రాజకీయాలను చేస్తున్నారని, రాముడిని రాజకీయంలోకి దించారని అన్నారు. ప్రజలకు మంచి పాలన ప్రజాస్వామ్య యుతంగా అందించి అభివృద్ధిలో ఆదర్శంగా ఉండాలని, ఎన్నికల్లో హిందూ, ముస్లిం ఎజెండాతో ముందుకు పోతుందని అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం చట్టాలను అమలు చేయాలని అన్నారు.

దళిత మహిళలకు అండగా ఉంటాం

- ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు సత్తిగారి లక్ష్మి

నవతెలంగాణ-కామారెడ్డి



ఎమ్మార్పీఎస్ పార్టీలో చేరినప్పటినుండి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతూనే దళిత మహిళలకు అండగా ఉంటున్నామని దళితనాయకులు సత్తిగారి లక్ష్మి తెలిపారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా, గతంలో మూడు సంవత్సరాలు నిజామాబాద్ జిల్లాలో పనిచేసిన సమయంలోను ఎవరికి ఎక్కడ ఎలాంటి ఆపద వచ్చినా ముందుండి వారికి న్యాయం జరిగే వరకు పోరాడి వారి సమస్యలను పరిష్కరించి న్యాయం చేశాను. ప్రస్తుతం కామారెడ్డి జిల్లాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రతి కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తూ పేద ప్రజలకు అండగా ఉంటున్నాను.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- న్యాయవాది గంట విప్లవ్ కిరణ్

నవతెలంగాణ-ఆర్మూర్



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, న్యాయవాది గంట విప్లవ్ కిరణ్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నవ తెలంగాణతో మాట్లాడుతూ.. అంటరాని తనాన్ని రూపుమాపిన అంబేద్కర్ ఆదర్శవంతుడని వివరించారు. ప్రపంచంలోనే అత్యధిక విగ్రహాలు గల నాయకుడు అని, ఆయన జయంతిని ప్రపంచంలోని 293 దేశాల్లో జ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటుందని తెలిపారు. గాడ్ ఫాదర్ ఆఫ్ ఇండియా మహోన్నతమైన వ్యక్తి అని ప్రపంచమే ఆయనకు సలాం కొడుతుందని, అది మన దేశానికే గర్వకారణం అని అన్నారు. మనందరి నాయకుడిగా, కులమతాలకు అతీతంగా గుర్తించి నేడు నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ పేరిట మోసం

- బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్తాం
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్న

నవతెలంగాణ-కామారెడ్డి



మాట్లాడుతున్న సాయన్న

ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితులను ఏండ్లుగా అధికార పార్టీలు మోసం చేస్తూనే ఉన్నాయని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటుతో బుద్ధిచెప్తామని అన్నారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని నవతెలంగాణ తో ప్రత్యేకంగా మాట్లాడారు.

'ఎస్సీ వర్గీకరణను సాధించడమే మా లక్ష్యం. బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీ రిజర్వేషన్, వర్గీకరణ 100 రోజుల్లో పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టబద్ధత చేస్తామని గత పది సంవత్సరాల క్రితం బిజెపి చెప్పిన మాయమాటలు నమ్మి మాదిగలు ఓట్లు వేసుకొని మోసం చేసిన విషయం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మందకృష్ణ మాదిగ ఇద్దరు కలిసి కొత్త నాటకాలు ఆడుతున్నారు. మొన్న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన మాదిగల విశ్వరూప వం వ ోన ఖ ంలో నరేంద్ర మోడీ వ ా ట్లా డ ు త ా మందకృష్ణ మాదిగ నా తమ్ముడు అని నేను ఎమ్మార్పీఎస్ కార్యకర్తననీ, నేను ఎమ్మార్పీఎస్ తో పని చేస్తాను, ఈసారి ఎస్సీ వర్గీకరణ పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెడ తానంటూ మాటలు పలికిన నరేంద్ర మోడీ మరిప్పుడు ఎస్సీ వర్గీకరణ కోసం కమిటీని వేస్తానంటూ మాదిగలను మరోసారి మోడీ మోసం చేస్తున్నారన్నారు. నరేంద్ర మోడీకి మందకృష్ణ మాదిగకు మేము సవాలు చేస్తున్నామని, ఎస్సీల వర్గీకరణ ఏబిసిడిలుగా వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు.

కమిటీలతో కాలయాపన

1965 సంవత్సరంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం లోకూర్ కమిషన్ నియమించింది. 1998 సంవత్సరంలో చంద్రబాబు ప్రభుత్వంలో రామచంద్రరావు కమిషన్ నియమించింది. 2007 సంవత్సరంలో ఉషామహర కమిషన్ నియమించారు. మళ్లీ నాలుగోవ కమిషన్ వేస్తామంటు బిజెపి పార్టీ మాదిగలను మరోసారి మోసం చేయడమే అవుతుందని దానికి ఇదే సాక్ష్యం అన్నారు. బిజెపి పార్టీ నాయకులు మాదిగల వాడలకు వస్తే ఎన్నికల సందర్భంలో వారిని తరిమి కొడతామని, వారికి సరైన గుణపాఠం చెప్తామని స్పష్టం చేశారు. బిజెపి పార్టీని ఈ ఎంపీ ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించడమే మాదిగల లక్ష్యం అన్నారు.

బీజేపీని పొరపాటుగా కూడా నమ్మొద్దు

మాదిగ ప్రజాస్వామిక వాదులారా బిజెపి పార్టీని పొరపాటున కూడా నమ్మి ఓటు వేయవద్దు. ఆ ఇద్దరు దొంగలు మందకృష్ణ మాదిగ, నరేంద్ర మోడీ కలిసి ఆడిన నాటకాలు చేసిన మోసాలు ఇప్పటికే తడిసి మోపడైనా అన్నారు. బిజెపికి ఓటు వేసి మరోసారి మోసపోదామా బిజెపి పార్టీ వాళ్ల ఓట్ల కోసం మాదిగల వాడలకు వస్తే చీపురు కట్టలతో జాడకట్టలతో సమాధానం చెప్పి తరిమికొట్టదామా మాదిగ జాతికి ఈ సందర్భంగా పిలుపునిస్తున్నామన్నారు.

పీడిత ప్రజల ఆశాజ్యోతి

- మొదటిపేజీ తరువాయి

1932లో డాక్టర్ అంబేద్కర్-గాంధీ ఒక అవగాహనకు వచ్చారు. ఇది ప్రసిద్ధ పునా ఒప్పందంగా మారింది. ఈ ఒడంబడిక ప్రకారం ఎన్నికల నియోజకవర్గాలపై ఒప్పదందంలో పాటు, అంటరాని వారికి ప్రభుత్వ ఉద్యోగాలు, శాసనసభలలో రిజర్వేషన్లు కల్పించారు. ప్రత్యేక ఓటర్ల ఏర్పాటును రద్దు చేశారు. ఈ ఒప్పందం దేశ రాజకీయ రంగంలో అణగారిన వర్గాలకు స్పష్టమైన, ఖచ్చితమైన స్థానం కల్పించింది. విద్య, ప్రభుత్వ సేవల అవకాశాలను కల్పించింది. ఓటు హక్కు దక్కింది. కొంతకాలం తరువాత డాక్టర్ అంబేద్కర్ ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించారు. ప్రాంతీయ ఎన్నికల్లో పాల్గొని బొంబాయి శాసనసభకు ఎన్నికయ్యారు. అతను జాగీర్దారీ వ్యవస్థ రద్దు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మొదటి న్యాయశాఖ మంత్రిగా ఎన్నికయ్యారు. హిందూ కోడ్ బిల్లుపై డాక్టర్ అంబేద్కర్‌కు, ప్రభుత్వంతో అభిప్రాయ బేధాలు తలెత్తాయి. దీంతో న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆ తరువాత రాజ్యాంగ ముసాయిదా కమిటీకి అంబేద్కర్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. 1948లో రాజ్యాంగ రూపకల్పన పూర్తి చేసి రాజ్యాంగ సభలో సమర్పించారు. 1949లో ఈ మసాయిదా చాలా తక్కువ సవరణలతో ఆమోదం పొందింది. అయితే హిందూ మతంలో కొనసాగుతున్న అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా అక్టోబర్ 14, 1956లో బీఆర్ అంబేద్కర్ ఆయన అనుచరులతో బౌద్ధమతాన్ని స్వీకరించారు. అంబేద్కర్ జీవితంలో అనేక అవార్డులు దక్కాయి. బోధిసత్వ (1956), భారతరత్న (1990), మొదటి కొలంబియన్ అహెడ్ ఆఫ్ దేర్ టైమ్ (2004), ది గ్రేటెస్ట్ ఇండియన్ (2012) ముఖ్యమైనవి.

బహిష్కృత హితకారిణి సభ, సమతా సైనిక్ దళ్ ఏర్పాటు చేసి సామాజిక రంగంలో అనేక కార్యక్రమాలు చేపట్టారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అసలు ఇంటిపేరు అంబావాడేకర్. కానీ అతని గురువు మహదేవ్ అంబేద్కర్ అతనికి పాఠశాల రికార్డులలో అంబేద్కర్‌గా ఇంటిపేరు పెట్టారు. విదేశాల నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ (పిహెచ్‌డి) పట్టా పొందిన మొదటి భారతీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కావడం విశేషం. లండన్ మ్యూజియంలో విగ్రహం ఉన్న ఏకైక భారతీయుడు కూడా డాక్టర్ అంబేద్కర్. భారత త్రివర్ణ పతాకంలో "అశోకచక్ర"కు స్థానం కల్పించిన ఘనత కూడా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కే దక్కుతుంది. మధ్యప్రదేశ్, బీహార్‌ల మెరుగైన అభివద్ధి కోసం, బాబాసాహెబ్ ఈ రాష్ట్రాల విభజనను 1950లలో ప్రతిపాదించారు. అయితే 2000 తర్వాత మధ్యప్రదేశ్, బీహార్‌లను విభజించి ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్‌లుగా ఏర్పాటు చేశారు. బాబాసాహెబ్ వ్యక్తిగత లైబ్రరీ "రాజ్‌గిర్"లో 50,000 కంటే ఎక్కువ పుస్తకాలున్నాయి. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రయివేట్ లైబ్రరీ. డాక్టర్ బాబాసాహెబ్ రచించిన "వెయిటింగ్ ఫర్ ఎ వీసా" పుస్తకం కొలంబియా యూనివర్సిటీలో పాఠ్య పుస్తకంగా ఉంది.

అంటరానితనం, వివక్షపై అసమాన్య పోరు చేసిన అంబేద్కర్

బార్ అసోసియేషన్ అధ్యక్షులు తెడ్డు నరసయ్య

నవతెలంగాణ-ఆర్మూర్



అంటరానితనం, వివక్షలపై అసమాన్య పోరు చేసిన పీడిత ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అట్టడుగు వర్గాల ఉన్నతికి తన జీవితాంతం పాటుపడిన మహనీయుడు అని పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తెడ్డు నర్సయ్య అన్నారు. ఆ మహనీయుని జన్మదినం సందర్భంగా తన లక్ష్య సాధనలో వెనక్కు తగ్గకుండా భారత దేశ న్యాయ శాస్త్ర మంత్రిగా ఎదిగిన మహనీయుడని అన్నారు. మతములన్నియు మాసిపోవును జ్ఞానముక్కటి నిలిచి వెలుగును అని గురజాడ అన్నట్లు జ్ఞానం ద్వారానే జీవితానికి వెలుగు, విద్య ద్వారానే అసమానతలు అంతరాలు తొలగిపోతాయని, రిజర్వేషన్ ఫలాలు అందించి అణగారిన వర్గాల విద్యకు నోచుకునేలా అంబేద్కర్ కృషి చేశారని అన్నారు.

అందరికీ విద్య నేర్చుకునే అవకాశం కల్పించారు

మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు పింజ అశోక్



మాట్లాడుతున్న అశోక్

నవతెలంగాణ-ఆర్మూర్

అంబేద్కర్ అందరికీ విద్య నేర్చుకునే అవకాశం కల్పించారని మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు పింజ అశోక్ శనివారం తెలిపారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 133వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన రాజ్యాంగాన్ని ఎంతో కష్టపడి దేశ ప్రజలకు ఉపయోగపడే విధంగా రచించారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా నడవాలని అన్నారు. కులాల, మతాల పునాదుల మీద రాజ్యాన్ని నిర్మించడం సరికాదని, అందరూ ఐక్యంగా ఉండి ఆయన ఆశయ సాధనలో అడుగులు వేయాలని తెలిపారు. బడుగు బలహీన వర్గాలు అందరికీ విద్యను అందుబాటులో ఉంచడం వల్లనే అందరూ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. దీంతో ఎందరో ఉత్తమ రాజకీయ నాయకులుగా విద్యావేత్తలుగా ముందుకు సాగుతున్నారని అన్నారు.

అట్టడుగు నుంచి.. ఆకాశమంత

- **నేడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 133వ జయంతి**

నవతెలంగాణ-ఆర్మూర్

అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు రామ్‌జీ అంబేద్కర్ జయంతి నేడు. ఉమ్మడి జిల్లాలతో పాటు వివిధ నియోజకవర్గాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అధికారికంగా, అలాగే దళిత సంఘాలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించేందుకు సమాయతమయ్యారు.

చిన్న నాటి నుంచే..

అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 అప్పటి సెంట్రల్ ప్రావిన్స్ ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ సమీపంలో మేవు గ్రామంలో జన్మించారు. తన తల్లిదండ్రులకు 14వ సంతానం. ఆయన జీవితం పోరాటాల సంగమం. ప్రతిభ దృఢ సంకల్పంతో జీవితంలో ప్రతి అడ్డంకిని అధిగమించ వచ్చని నిరూపించారు. భారత దేశంలో వేళ్లూనుకున్న కుల వ్యవస్థ అంబేద్కర్ జీవితంలో అతిపెద్ద అవరోధమైంది. మహర్ కులంలో జన్మించినందుకు అంబేద్కర్‌ను అంటరానివానిగా ముద్రించి అవమాన పరిచారు.

విద్యాభ్యాసం..

1907లో భీమ్రావు బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. తర్వాత 1913లో బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్‌లో పట్టభద్రుడయ్యాడు. ఆ సమయంలో ఆయన తండ్రి మరణించాడు. చాలా విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్నప్పటికీ కొలంబియా విశ్వవిద్యాలయంలో తదుపరి చదువుల కోసం యుఎస్ఏ వెళ్లే అవకాశాన్ని అంగీకరించాలని భీంరావు నిర్ణయించుకున్నాడు. బరోడా మహారాజా స్కాలర్షిప్‌ను అందుకున్నాడు. 1913 నుంచి 1917 వరకు, 1920 నుండి 1923 వరకు విదేశాలలో ఉన్నారు. ఈ కాలంలో ఒక ప్రముఖ మేధావిగా స్థిరపడ్డారు. కొలంబియా యూనివర్సిటీ అంబేద్కర్ డిసిస్‌కు పిహెచ్‌డీ ప్రదానం చేసింది.

కొలంబియా విశ్వవిద్యాలయం 2004లో ప్రపంచంలోని అగ్రశేణి వంద మంది పండితుల జాబితాను రూపొందించింది. ఆ జాబితాలో మొదటి పేరు అంబేద్కర్‌ది కావడం విశేషం. 64 సబ్జెక్టులలో మాస్టర్, హిందీ, పాళీ, సంస్కృతం, ఇంగ్లీష్, ఫ్రెంచ్, జర్మన్, మరాఠీ, పర్షియన్, గుజరాతీ వంటి 9 భాషలపై ఆయనకు అవగాహన ఉంది. అతను దాదాపు 21 సంవత్సరాల పాటు ప్రపంచంలోని అన్ని మతాలను తూలనాత్మకంగా అధ్యయనం చేశారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో బాబాసాహెబ్ 8 సంవత్సరాల చదువును కేవలం రెండు సంవత్సరాల మూడు నెలల్లో పూర్తి చేశారు. ఇందుకోసం ఆయన రోజుకు 21 గంటలు చదువుకున్నారు.

అంటరానితనానికి వ్యతిరేకంగా..

1923 ఏప్రిల్‌లో భారతదేశానికి వచ్చిన తర్వాత అంటరాని, అణగారిన వర్గాల తరపున అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించారు. ఈ సమయంలో భారతదేశంలో రాజకీయ పరిస్థితి గణనీయమైన మార్పులకు లోనైంది. ఓవైపు జాతీయ ఉద్యమంతో పాటు అణగారిన స్త్రీలు, పేదల హక్కుల కోసం జీవితాంతం పోరాడారు. దేవాలయాలలోకి దళితుల ప్రవేశం నిషేధించబడింది. ప్రభుత్వ బావులు, చెరువుల నుంచి నీటిని తోడుకోలేకపోయారు. పాఠశాలలో వారి ప్రవేశం నిషేధించబడింది. 1920 యోర్లో చౌదర్ ట్యాంక్ వద్ద మహా మార్చుకు నాయకత్వం వహించారు. ఇది కుల వ్యతిరేక, అర్చకుల వ్యతిరేక ఉద్యమానికి నాంది పలికింది. 1930లో డాక్టర్ అంబేద్కర్ నాసిక్‌లోని కాలరాం ఆలయంలో ప్రారంభించిన ఆలయ ప్రవేశ ఉద్యమం మానవ హక్కులు సామాజిక న్యాయం కోసం పోరాటంలో మరొక మైలురాయి. సెప్టెంబర్ 24, 1932 సంవత్సరం డాక్టర్ అంబేద్కర్ గాంధీజీలు ఒక అవగాహనకు రావడం ప్రసిద్ధ పూనా ఒప్పందంగా మారింది. ఈ ఉడంబడిక ప్రకారం ఎన్నికల నియోజకవర్గాలపై ఒప్పందంతో పాటు అంటరాని వారిని, ప్రభుత్వ ఉద్యోగులు శాసనసభలలో రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. ప్రత్యేక ఓటర్ల ఏర్పాటును రద్దు చేశారు. ఈ ఒప్పందం దేశ రాజకీయ రంగంలో అణగారిన వర్గాలకు స్పష్టమైన ఖచ్చితమైన స్థానం కల్పించింది. తర్వాత అంబేద్కర్ ఇండిపెండెంట్ లేబర్ పార్టీని ఏర్పాటు చేసి ప్రాంతీయ ఎన్నికలలో పాల్గొని బొంబాయి శాసనసభకు ఎన్నికయ్యారు. ఆ రోజుల్ల అతను జాగిర్దారి వ్యవస్థను రద్దు చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పాడు. 1947 భారత దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు స్వతంత్ర భారత దేశానికి మొదటి న్యాయశాఖ మంత్రి అయ్యారు. హిందూ కోడు బిల్లుపై డాక్టర్ అంబేద్కర్‌కు ప్రభుత్వంతో అభిప్రాయ భేదాలు తలెత్తాయి. దీంతో ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీకి అంబేద్కర్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఆయన రాజ్యాంగ రూపకల్పనలో బిజీగా ఉన్న సమయంలో భారత దేశం అనేక సంక్షోభాలను ఎదుర్కొంది. 1948 ప్రారంభంలో డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదాను పూర్తిచేసి రాజ్యాంగ సభలో సమర్పించారు. 1949 నవంబర్‌లో ఈ ముసాయిదా చాలా తక్కువ సవరణలతో ఆమోదించారు. షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతులకు సామాజిక న్యాయాన్ని అందించేందుకు రాజ్యాంగంలో అనేక నిబంధనలు చేశారు. సాంప్రదాయ మత విలువలను వదిలి కొత్త ఆలోచనలను అలవర్చుకోవాలని డాక్టర్ అంబేద్కర్ అభిప్రాయపడ్డారు. రాజ్యాంగంలో పొందుపరిచిన పౌరులందరికీ గౌరవం ఐక్యత స్వేచ్ఛ హక్కులపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారు. లండన్ మ్యూజియంలో విగ్రహం ఉన్న ఏకైక భారతీయుడు కూడా డాక్టర్ అంబేద్కర్. భారత త్రివర్ణ పతాకంలో అశోకచక్రకు స్థానం కల్పించిన ఘనత బాబాసాహెబ్‌కే దక్కుతుంది.



హైదరాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం..

దేశంలోని ఎత్తైన అంబేద్కర్ విగ్రహం..

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం దేశంలోనే ఏకైక విగ్రహం గత బీఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కుల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి.

జయంతి వేడుకలకు ముస్తాబవుతున్న విగ్రహాలు

నవతెలంగాణ-సదాశివనగర్

అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలను శనివారం రంగులతో ముస్తాబు చేశారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు రంగులు వేశారు. మండలంలోని ఉత్నూర్, వజ్జపల్లి, పద్మాజివాడి, అడ్లూర్ ఎల్లారెడ్డి, భూంపల్లి, సదాశివనగర్, కుప్రియల్, లింగంపల్లి, జనగాం, మర్కల్, తదితర గ్రామాల్లో విగ్రహాలను రంగులతో అలంకరించారు.

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు వివిధ పార్టీలు పెద్దఎత్తున నిర్వహించే అవకాశం ఉన్నట్టు స్థానికంగా చర్చలు వినిపిస్తున్నాయి.



విగ్రహానికి రంగులు వేస్తున్న దృశ్యం

వ్యక్తి ఆరాధన సరికాదని ఆనాడే చెప్పిన అంబేద్కరుడు



అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన యాదిలో..

ప్రజాస్వామ్యానికి వ్యక్తి ఆరాధన చాలా ప్రమాదం అని రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు అంబేడ్కర్ ఆనాడే అన్నారు. అంబేడ్కర్ వ్యక్తి ఆరాధన ప్రజాస్వామ్యా స్ఫూర్తిని దెబ్బతిస్తుందని, చివరకు విలువలు పతనమౌతాయని హెచ్చరించాడు. కానీ నేడు దేశంలో రాజకీయ పార్టీలు తమ సిద్ధాంతాలను, తాము చేసిన అభివృద్ధి చూసి కాకుండా కేవలం తమ నాయకుడిని చూసి ఓటు వెయ్యాలని ప్రజలకు చెప్పడం వారి దిగజారుడుతనాన్ని చూస్తూనే ఉన్నాము. వ్యక్తి ఆరాధన చివరికి నియంతృత్వానికి దారి తీస్తుందని చెప్పారు బాబాసాహేబ్ అంబేద్కర్. ఇది ప్రజాస్వామ్య మనుగడకు చాలా ప్రమాదకర మన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడటానికి అసలైన కారణాలను గుర్తించకుండా ప్రజాస్వామ్యా పరిరక్షణ పేరుతో ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యావంతులు చేసే ప్రయత్నాలు విజవంతం కావు.

కులవ్యవస్థ ప్రజాస్వామ్యానికి పెద్ద అవరోదమని అంబేద్కర్ భావించాడు. అంబేద్కర్ భావనలో కులవ్యవస్థ ఉన్నంత కాలం ప్రజాస్వామ్యం విజయ వంతం కాదు అన్నాడు. కుల వ్యవస్థ సిద్ధాంతాలు ప్రజాస్వామ్య భావాలకు వ్యతిరేకమైనవని ఆయన పేర్కోన్నారు. అంబేడ్కర్ ఏకులంలో పుట్టిన వ్యక్తి ఆ కుల వృత్తి చెయ్యాలని చెప్పడం ప్రజాస్వామ్య భావన కాదన్నాడు. కుల వ్యవస్థ ఉన్నంత కాలం ప్రజా స్వామ్యం భారత దేశంలో విజయవంతం కాదన్నాడు. నేడు మన దేశంలో రోజు రోజుకు కుల వ్యవస్థ, వివిక్ష పెరుగుతుందే కానీ తగ్గడం లేదు. కావున దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉండటానికి కుల వ్యవస్థ కూడా ప్రధాన కారణమనే చెప్పవచ్చు. రాజకీయ రంగంలో నైతిక విలువలు పాటించకపోతో చాలా దుష్పరిణామాలు సంభవి స్తాయని, చివరికి ప్రజాస్వామ్యం పతనావస్థకు చేరుకుంటుందని అన్నారు బాబాసాహేబ్ అంబేద్కర్.

ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రజాస్వామ్యం మీద అపార విశ్వాసం కలిగి ప్రజాస్వామిక భావనను రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజాస్వామ్య తత్వవేత్త రాజ్యాంగ నిర్మాత అయిన డా.బీ.ఆర్. అంబేడ్కర్ 134వ జయంతినీ ఏప్రిల్ 14నాడు దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంలో ప్రజాస్వామ్యం విజ యవంతం కావడానికి అంబేద్కర్ పేర్కొన్న సూచనల గురించి ప్రస్తుత పరిస్థితులలో తెలుసుకోని చర్చించుకోవల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే ఆయనకు మనం ఘనమైన నివాళి అర్పించినవారవుతాం.



లింబూరి లక్ష్మణ్
దళితరత్న అవార్డు గ్రహీత
జర్నలిస్టు - బోధన్


డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి 133 వ
జయంతి శుభాకాంక్షలు...
కామారెడ్డి జిల్లా ప్రజలకు, నాయకులకు,
అధికారులకు, అనధికారులకు,
ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు...
డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి 133 వ
జయంతి శుభాకాంక్షలు..
మద్దెల భాగయ్య
గ్రామం&మం॥ సదాశివనగర్, జిల్లా॥ కామారెడ్డి


డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి 133 వ
జయంతి శుభాకాంక్షలు...
ఆర్మూర్ ప్రజలకు, నాయకులకు,
అధికారులకు, అనధికారులకు,
ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు...
డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి 133 వ
జయంతి శుభాకాంక్షలు..
పింజ అశోక్
మున్సిపల్ కార్మిక
సంఘం నాయకులు ఆర్మూర్


డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి 133 వ
జయంతి శుభాకాంక్షలు...
జయంతి శుభాకాంక్షలు..


డా॥ బి.ఆర్. అంబేద్కర్
133 వ జయంతి శుభాకాంక్షలు
లింబారి లక్ష్మణ్
అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు...


డా॥ బి.ఆర్.అంబేద్కర్ గారి 133వ జయంతి శుభాకాంక్షలు
బంటు దయానంద్
మాజీ సర్పంచ్, రాంపూర్, మండలం: ఆర్మూర్,
జిల్లా: నిజామాబాద్


డాక్టర్ బిఆర్ అంబేద్కర్
133వ జయంతి శుభాకాంక్షలు
శ్రీ బాబా సాహెబ్ అంబేద్కర్
133వ జయంతి పురస్కరించుకొని
జిల్లా ప్రజలకు,
అధికారులకు,
మిత్రులకు
శ్రేయోభిలాషులకు
శుభాకాంక్షలు
సీహెచ్ భూమయ్య
అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్
నిజామాబాద్


డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి శుభాకాంక్షలు
మాన్య శ్రీ బాబా సాహెబ్ అంబేద్కర్
గారి 133వ జయంతి పురస్కరించుకొని
జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు
నాయకులకు, మిత్రులకు
శ్రేయోభిలాషులకు
గ్రామం, ఏఆర్‌పి క్యాంప్
మండలం ఎడపల్లి, జిల్లా నిజామాబాద్


డా॥ బి.ఆర్.అంబేద్కర్ గారి
133వ జయంతి శుభాకాంక్షలు
శ్రీ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి
133వ జయంతి సందర్భంగా నిజామాబాద్
జిల్లా ప్రజలకు, నాయకులకు, అధికారులకు,
అనధికారులకు, మిత్రులకు మరియు
శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు..
తలారి చందు
దళిత నాయకులు, ఆర్మూర్,
జిల్లా: నిజామాబాద్


డా॥ బి. ఆర్. అంబేద్కర్ 133 వ
జయంతి శుభాకాంక్షలు...
కామారెడ్డి జిల్లా ప్రజలకు, నాయకులకు,
అధికారులకు, అనధికారులకు,
ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు...
డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి 133 వ
జయంతి శుభాకాంక్షలు..
సత్తిగారి లక్ష్మి


డా॥ బి. ఆర్. అంబేద్కర్ 133 వ
జయంతి శుభాకాంక్షలు...
కామారెడ్డి జిల్లా ప్రజలకు, నాయకులకు,
అధికారులకు, అనధికారులకు,
ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు...
డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి 133 వ
జయంతి శుభాకాంక్షలు..
రామన్
సిఐ కామారెడ్డి రూరల్
రాజు
ఎస్ఐ దేవునిపల్లి
విజయ్
ఎస్ఐ రామారెడ్డి
శ్రీనివాస్ గౌడ్
ఎస్ఐ మాచారెడ్డి


శ్రీ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 133వజయంతి
డా॥ బి. ఆర్. అంబేద్కర్ గారి 133 వ
జయంతి శుభాకాంక్షలు...


నిజామాబాద్ జిల్లా ప్రజలకు,
నాయకులకు, అధికారులకు,
అనధికారులకు,ప్రజా ప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి
133వ జయంతి
శుభాకాంక్షలు...
ఇందూరు సాయిలు
సోషల్ వర్కర్
గ్రామం॥ ఘన్‌పూర్, మం॥ వర్ని, జిల్లా॥ నిజామాబాద్..


డా॥ బి. ఆర్. అంబేద్కర్ గారి 133 వ
జయంతి శుభాకాంక్షలు...
కామారెడ్డి జిల్లా ప్రజలకు, నాయకులకు,
అధికారులకు, అనధికారులకు,
ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు...
బి. దేవులు
NC ప్రభాకర్
డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (DTF) జిల్లా కామారెడ్డి


డా॥ బి. ఆర్. అంబేద్కర్ 133 వ
జయంతి శుభాకాంక్షలు...
కామారెడ్డి జిల్లా ప్రజలకు, నాయకులకు,
అధికారులకు, అనధికారులకు,
ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు...
మీ శ్రేయోభిలాషి... కామారెడ్డి జిల్లా.


భారత రాజ్యాంగ నిర్మాత డా.. బి.ఆర్ అంబేద్కర్ గారి
133 వ జయంతి శుభాకాంక్షలు
బోధన్ నియోజక వర్గ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు,
అధికారులకు,మిత్రులకు, మరియు శ్రేయోభిలాషులకు
డా..బి.ఆర్.అంబేద్కర్ గారి 133వ జయంతి
శుభాకాంక్షలు
బండారు పోశెట్టి మాదిగ
జాదవ్ ఫకీరా నాయక్
లక్ష్మీ గారి భూమయ్య మాదిగ


జిల్లా ప్రజలకు,
ప్రజా ప్రతినిధులకు,అధికారులకు, మిత్రులకు,
మరియు శ్రేయోభిలాషులకు
డా..బి.ఆర్.అంబేద్కర్
గారి 133వ జయంతి
శుభాకాంక్షలు
MRPS
VHPS
బీరప్ప
సలీం
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (MRPS) నిజామాబాద్ జిల్లా

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
5
ఆదివారం | ఏప్రిల్ 14, 2024 | www.navatelangana.com

చెరువులో మునిగి.. ముగ్గురు యువకులు మృతి

- ఊరంతా విషాదం

నవతెలంగాణ-మాక్లూర్

ఈత కోసం వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ముగ్గురు మృత్యువాత పడ్డారు. ఈ విషాదకర ఘటన నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం ఒడ్యాట్‌పల్లి శివారులో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కళ్లెం వెంకటేష్ (16), మహేష్ (20), నవీన్ (19) సాయితేజ నలుగురు యువకులు గ్రామ శివారులోని చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లారు. అందులో నుంచి సాయి తేజ అనే యువకుడు బయట చెరువు కట్టపైనే ఉన్నాడు. చెరువులో వెళ్లిన వారు ఎక్కువ సేపు బయటకు రాలేదు.


మృతి చెందిన యువకులు

వివరాలు మెయిన్‌లో..

టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్రస్థాయిగ్రూప్-2,ఎస్ఐ,కానిస్టేబుల్ పరీక్షలకు సన్నద్ధనవుతున్న అభ్యర్థులకు ఈ నెల 14న తెలంగాణ యూనివర్సిటీలో ఒఎసిఈ వారి సౌజన్యంతో గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు వర్సిటీ గిరిజన శక్తి విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీను నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యహ్నం1గంటల వరకు గ్రూప్-2, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు పరీక్ష ఉంటుందని వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వరి వర్షార్పణం


రెంజల్: తడిసిన ధాన్యం


లింగంపేట్: అకాల వర్షంతో తడిసి ముద్దయిన ధాన్యం


పొతంగల్‌లో...

- పంటలను ముంచుతున్న అకాలవర్షాలు
- ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల భారీ వర్షం
- కొట్టుకుపోయిన వరి ధాన్యం.. నేలవాలిన మామిడి
- ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-విలేకరులబృందం

అకాల వర్షం రైతులను నిలువునా ముంచుతుంది. గత నెలలో కురిసిన భారీ వర్షంతో ఇప్పటికే రైతులు నష్టపోగా.. ప్రస్తుతం కోతలు కోసిన, కోతకు వచ్చిన వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి పలు మండలాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో ఆరబెట్టిన ధాన్యం కొట్టుకుపోగా, మొక్కజొన్న నేలవాలింది. మామిడి నేలరాలింది.

లింగంపేట్ : కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం భారీ వర్షం కురిసింది. శుక్రవారం రాత్రి 11 గంటలకు మొదలైన వర్షం శనివారం తెల్లవారు జాము వరకు కురిసింది. దీంతో కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యం తడిచి ముద్దయింది. కొనుగోలు కేంద్రాలు నీటిమడుగులను తలపించాయి. ధాన్య కొట్టుకు పోయింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా.. ఇప్పటి వరకు ఒక్క లారీ ధాన్యం తరలించలేదని, దీంతో తూకం వేసిన ధాన్యం సైతం తడిచి ముద్దయిందని రైతులు వాపోయారు. లారీల కొరతతో కొనుగోలు చేసిన ధాన్యం తరలించలేకపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది.

కల్లాల్లో తడిసి ముద్దయిన ధాన్యం

పోతంగల్ : మండలంలోని గ్రామాలలో వరి సుగ్గి జోరుగా జరుగుతుండగా, అకాల వర్షాలు కురవడం వల్ల రైతులు ధాన్యాన్ని ఎండబెట్ట లేక తిప్పలుపడుతున్నారు. నేతలు వచ్చి ఓదార్చినా, ఆదుకునే నాథుడే కరువైన్నారని రైతులు వాపోతున్నారు. ధాన్యం రక్షణకు పట్టాలు పంపిణి చేసి, సత్వరమే కొనడానికి కొనుగోలు కేంద్రాలు, రవాణా సౌకర్యాలు కావాలని ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఏవో శ్రీనివాసరావు

కోటగిరి : శుక్రవారం సాయంత్రం నుంచి కురిసిన అకాల వర్షంతో ధాన్యం తడిసిపోవడంతో శనివారం మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు వల్లభాపూర్ తదితర గ్రామాలలో వరి ధాన్యాన్ని పరిశీలించారు. రైతులకు ధైర్యం కల్పించారు. ఎటువంటి ఆందోళన చెందవద్దని ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని భరోసా కల్పించారు.

ఎకరానికి 30 వేల పరిహారం చెల్లించాలి
సీపీఐ(ఎం) నాయకుల డిమాండ్

వర్ని : మోస్రా రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి నేలకొరిగిన పంట పొలాలను శనివారం సీపీఐ(ఎం) నేతలు నన్నేసాబ్, మేకల మల్లేష్ రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలకు రైతాంగం నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ,30 వేలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నర్సయ్య, మోహన్, సిరాజుద్దీన్, సాయిలు, బోయిడి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో రైతాంగం

రెంజల్ : రెంజల్ మండలంలోని రోడ్లపై ఆరబోసిన ధాన్యం తడిసి ముద్ద అవడంతో రైతుల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పడ్ల చేతికి వచ్చిందన్న గంపెడు ఆశతో ఉన్న రైతులకు అకాల వర్షాలు కన్నీటిని మిగిల్చాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వడ్లను ఆరబెట్టుకోవడానికి స్థలం లేకపోవడంతో రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం వాహనాల రాకపోకలకు ధాన్యం వాటి టైర్ల కింద పడి నష్టం జరుగుతుందంటున్నారు. తడిసిన ధాన్యం నల్ల రంగు మారడంతో రైతన్నలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

పరిశీలించిన అధికారులు

రెంజల్ : రెంజల్ మండలంలోని దూపల్లి, బోర్గాం గ్రామ శివారులో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్, వ్యవసాయ విస్తీనాధికారి ప్రసాద్ శనివారం పరిశీలించారు. ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దవ్వడంతో పైపై వాటిని తొలగించి వేరే పట్టాలో వాటిని ఆరబెట్టాలని రైతులకు సూచనలు ఇచ్చారు.

అకాల వర్షంతో ఆగమవుతున్న అన్నదాత

నాగిరెడ్డిపేట్ : అకాల వర్షాలు కురవడంతో నాగిరెడ్డిపేట మండలంలోని పలు గ్రామాలలో రైతులు ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. వరి పంటను కోసి కొనుగోలు కేంద్రాలకు తరలించి అక్కడ ఆరబోసిన వరి ధాన్యం తడిసిపోవడంతో అన్నదాతలు ఆగమవుతున్నారు. శనివారం ఉదయం నుండి ఈదురు గాలులు వర్షపు చినుకులు పడడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన వారి ధాన్యం పై టాపర్లు కప్పి అన్నదాతలు తమ ధాన్యాన్ని కాపాడుకుంటు న్నారు. అకాలంగా వర్షం చినుకులు రావడంతో కూతకు వచ్చిన వరి ధాన్యాన్ని కూడా కోయకుండా అన్నదాతలు నిలిపివేస్తున్నారు. ప్రభుత్వం త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేసి తమని ఆదుకోవాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు.


తడిసిన ముద్దయిన ఆరబోసిన ధాన్యం


వర్ని: పంటను పరిశీలిస్తున్న సీపీఐ(ఎం) నాయకులు


రెంజల్: ధాన్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు


కోటగిరిలో...

హఠాత్తు వర్షం.. అన్నదాత ఆగం

పెద్దకొడప్‌గల్ : మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ధాన్యం విక్రయించే కేంద్రాలలో తెచ్చిపోసినా పంటలు వర్షంతో కొట్టుకుపోయాయి. కొన్ని గ్రామాలలో రోడ్డుపై వరి ధాన్యంతో పాటు జొన్నలు వేశారు. రాత్రి వర్షం రావడంతో ధాన్యం కుప్పలు కొట్టుకుపోయాయి. జొన్న పంట కోసి వారాలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వము జొన్న కంటలను ఏర్పాటు చేయకపోవడంతోనే జొన్న పంట వర్షం పాలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జొన్న కంట ముందస్తుగా ఏర్పాటు చేసినట్లయితే ఇప్పటివరకు జొన్నలు కాంట అయ్యేవయని రైతు ఇంట్లో ఆశలు చిగురించేవని రైతులు కంట నీరు పెడుతున్నారు.దేవుడు కరుణించకపోయినా ప్రభుత్వం కరుణించి ఉంటే రైతులకు ఇంత ఆవేదన ఉండేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షానికి ఇటు జొన్న అటు వరి రైతులను ముంచేశాయని లబోదిబోమంటున్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ కొనుగోలు అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోయారని అంటున్నారు. సొసైటీ పరిధిలో కొనుగోలు కేంద్రాలు కలెక్టర్ చెప్పగానే ప్రారంభించారు. వరి ధాన్యం సకాలంలో కొనుగోలు చేయకపోవడం అదే సమయంలో అకాల వర్షాలు కురిసి చేతికొచ్చిన పంట తడిసి ముద్దయిందన్నారు. ప్రభుత్వాలు మారినా రైతుల బ్రతుకులు మారడం లేదని,ప్రభుత్వ నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారుల యంత్రాంగము స్పందించి పంట నష్టపరిహారము సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని రైతుల కోరారు.


ధాన్యాన్ని ట్రాక్టర్లో నింపుతున్న రైతులు



నేలకొరిగిన వరి పంట

నేలకొరిగిన జొన్న, వరి

పిట్లం : యాసంగి సీజన్ పై గంపెడు ఆశలు పెట్టుకొని రైతులు వేలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టిన పంటలు అకాల వర్షానికి నీటిపాలయ్యాయి. మరోపక్క 15 రోజులలో వచ్చే జొన్న , వరి పంటలు శుక్రవారం రాత్రి , శనివారము కురిసిన అకాల వర్షానికి మండలంలోని పంటలు నేలకొరిగాయి.

ఒకవైపు ఈదురుగాలు బలంగా వీయడంతో జొన్న పంట , వరి అంతా నేల కొరిగాయి. కోతదశకు చేరుకున్న వరి , జొన్న పంటలు నేలకొరుగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ అధికారుల నివేదికల ప్రకారం మండల వ్యాప్తంగా రబ్బీ సీజన్ కు గాను రైతులు 10,167 .29 ఎకరాలలో వరి , 12 .411.19 ఎకరాలలో జొన్న , 290 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసినప్పటికీ కొంతమేర వరి , జొన్న , మొక్కజొన్న పంటలు చేతికొచ్చినప్పటికీ , కోత దశలో మిగిలిన పంటలను సైతం అకాల వర్షాలు వెంటాడుతున్నాయి.

మార్చి నెలలో అకాల వర్షాలకు జొన్న , వరి పంటలు కొంత మేరకు నష్టపోయినప్పటికీ మిగిలిన పంట నైనా దక్కించుకుందామని ఆలోచనతో ఉన్న రైతులకు మళ్లీ కురిసిన అకాల వర్షాలతో నోటికొచ్చిన పంట నీటిపాలై తడిసి ముద్దవ్వడంతో అట్టి దాన్యాన్ని కి మద్దతు ధర రాదేమోనని దిగులు చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం చెల్లించి, ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

తడిచిన ధాన్యం మద్దతు ధరతో కొనాలి

తాను పండించిన వరి ధాన్యాన్ని మండల కేంద్ర మార్కెట్ కమిటీ ఆవరణలో ఆరబెట్టడానికి వారం రోజులుగా తీసుకొచ్చి నప్పటికీ మేఘాల మబ్బు , అకాల వర్షానికి ఎండకపోగా శుక్రవారం రాత్రి, శనివారము కురిసిన అకాల వర్షానికి ధాన్యము నీట పాలయింది. దీంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు.


శంకర్ రైతు పోతిరెడ్డిపల్లి

మామిడి పంటకు భారీ నష్టం

జుక్కల్ : మండలంలోని పలు గ్రామాలలోని మామిడి తోటల పెంపకం చేపడుతున్నా గాలీ, దుమారం, అకాల వర్షానికి మామిడి పంటకు భారీగా నష్టం వాటిల్లిందని మామిడి రైతులు తెలిపారు. గత రెండు రోజులుగా తుఫాన్ వలన వాతావరణంలో పలు మార్పులు సంభవించింది. గురువారం గాలీ దుమారంం విపరితంగా వీయడంతో ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అనంతరం ఆకాశంలో మార్పుతో ఉరుములు, మెరుపులు పెద్ద శబ్దావతో చెవులకు విన్పించే భయనకంగా కంపనలు భయాందోళనకు గురిఅయ్యారు. అంతలోనే భారీగా అకాల వర్షం కురియడంతో చివరగా లేట్ గా వితుకున్న పంటలైన పొద్దుతిరుగుడు, జొన్న , మక్కలు కోతకు వస్తున్న క్రమంలో , అదేవిధంగా మామిడి గాలీ దుమారంతో పంటలకు కాయలు భూమి పాలు కావడం తో అందోళనలో మామిడి రైతులు ఉన్నారు. ముందే మామిటి చెట్లలకు కాత పూత తక్కువగా ఉన్న సమయంలో ఎక్కడో ఒకటి రెండు చెట్లకు కాయలు కాసాయి. అకాల వర్షం ఉన్న ఒక్కటిరెండు కాసిన మామిడి పంట రైతులకు శోకం మిగిల్చిందని రైతులు వాపోయారు. నాలుగు రోదులైతే మామిడి పంట కోతకు వచ్చే వేళ ఇలా ప్రకృతి కోపంతో రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది. రాష్ట్ర ప్రభూత్వం మామిజి రైతులకు ఆదుకోవాలని జుక్కల్ మండల మామిడి రైతులు కోరుతున్నారు.


అకాల వర్షానికి రాలిన మామిడి కాయలు

అభయ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని లక్ష్మి ప్రియ నగర్ 2, 18 డివిజన్ ముబారక్ నగర్ శ్రీ స్వయంభు అభయ అంజనేయ స్వామి శివ పంచాయతన నవ గ్రహ సహిత విగ్రహ ప్రతిష్ఠ జప హెూమాధులు, ప్రాణ ప్రతిష్ట ప్రధాన అర్చకులు రణదీష్ శర్మ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. లక్ష్మి ప్రియ 1, 2, శ్రీ జనప్రియా నగర్ కాలనీ, గంగా గాయత్రి, కస్తూరి గార్డెన్, గణేష్ నగర్ కాలని అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యుల సహకారంతో కార్యక్రమాలు నిర్వహించినట్టు అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాలనీ వాసులు సహాయ సహకారాలతో పురాతన స్వయంభు అభయాంజనేయ స్వామి ఆలయాన్ని పున ప్రతిష్ట చేసినట్టు తెలిపారు. ఆదివారం సామూహిక కుంకుమార్చన, తదనంతరం శివ పార్వతుల శాంతి కళ్యాణం నిర్వహించనున్నట్లు చెప్పారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-మోపాల్



వర్షానికి తడిసిన ధాన్యాన్ని చూపుతున్న రైతు

మండల కేంద్రంలో గల వివిధ గ్రామాలలో శనివారం కురిసిన వర్షానికి ధాన్యం తడిసిపోయింది. ఆరుకాలం కష్టపడి పండించిన రైతు ధాన్యం విక్రయించే సమయంలో వర్షం వల్ల నానిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తడిసిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతున్నారు. కొనుగోలు సమయంలో రంగు మారిందని ఎక్కువ మొత్తంలో కడ్తను తీయడం ప్రభుత్వం కట్టడి చేయాలని వారు కోరుతున్నారు. ఇప్పటికే పెట్టుబడికి చాలా పెద్ద మొత్తంలో ఖర్చు చేశారు. పంట అమ్ముకునే సమయానికి మాత్రం రైతులు ప్రకృతి వైపరిత్యాల వల్ల ఇబ్బంది పడుతున్నారు. కొత్త ప్రభుత్వంలోనైనా రైతులకు బోనస్‌తో పాటు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తే రైతు కళ్లల్లో ఆనందం చూడొచ్చు.

నేడు 'అలుపెరుగని పోరాటం' పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రముఖ పాత్రికేయుడు న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రదీప్ పురకాయస్థ రచించిన అలుపెరగని పోరాటం పుస్తక ఆవిష్కరణ ఆదివారం మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనం నందు ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ కార్యదర్శి కే రామ్మోహన్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు పుస్తకాన్ని పరిచయం చేస్తారని, డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, డాక్టర్ రామ్మోహన్‌రావు, శాస్త్రుల దత్తాత్రేయ రావు, తదితరులు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ప్రజాస్వామిక వాదులు, జర్నలిస్టులు, విద్యార్థి సంఘ నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

శ్రామిక వర్గ విముక్తే కానూరుకి నివాళి

- అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసు



చిత్రటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-మాక్లూర్

శ్రామిక వర్గ విముక్తికి ఆలాపన, చేయడమే కానూరికి నిజమైన నివాళి అని అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసు తెలిపారు. శనివారం మండలంలోని బొర్గం (కె) గ్రామంలో కానూరి వెంకటేశ్వరరావు తొమ్మిదవ స్మారక సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితాంతం జనం కోసం జీవించడం ఉన్నతమని కానూరి సాంస్కృతిక సైనికాధిపతిగా పనిచేసి ప్రజా కళాకారులకు స్ఫూర్తిని ఇచ్చారని ఆయన తెలిపారు. ఇందిరమ్మ జైల్లో పెట్టిన తన కళం స్వరం ప్రజలపక్షమేనని నిరూపించారని ఆయన అన్నారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా అరుణోదయ గళం ఆలాపన కొనసాగుతూనే ఉంటుందని దాసు అన్నారు. కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నిజామాబాద్ ప్రధాన కార్యదర్శి ఎస్కే. అబ్దుల్, అరుణోదయ, ప్రజా సంఘాల నాయకులు దెశెట్టి సాయి రెడ్డి, కృష్ణా గౌడ్, శంకర్, నాగేష్, గంగాధర్, రాధా, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

- హాజరుకానున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని అర్గుల్ గ్రామంలోని జిల్లా గురడి రెడ్డి సంఘం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి శనివారం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జగిత్యాల ఎమ్మెల్సీ నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

నేడు బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

- హాజరుకానున్న నిజామాబాద్ బీఆర్‌ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గౌడ సంఘం ఫంక్షన్ హాల్‌లో నిజామాబాద్ పార్లమెంట్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక ఆదివారం నిర్వహించనున్నట్టు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోజన్న శనివారం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు, మాజీ ఎమ్మెల్సీ విజి గంగాధర్ గౌడ్,, ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పాల్గొంటారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

19నుంచి శ్రీలక్ష్మి వెంకటేశ్వర శ్రీ ఆదినాథ స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర శ్రీ ఆదినాథ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుంచి 25 వరకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు ముసుకు సాయి రెడ్డి, చెంగల దేవదానం, గంగారెడ్డి శనివారం తెలిపారు. 19న ఏకాదశి అంకురార్పణం 20న ధ్వజారోహణం(గరుడ లగ్నం) 21న హెూమం, 22న హెూమం, 23న మంగళవారం హనుమాన్ జయంతి, జాతర రథోత్సవం, 24న చక్ర తీర్థం, 25న నాగవెల్లి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామ, మండలం ప్రజలు అందరూ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని కోరారు.

రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

- ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోర్త రాజేందర్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు కొండ దేవన్నతో ఉమ్మడి జిల్లా మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోర్త రాజేందర్ కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గోర్త రాజేంధర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మున్నూరు కాపు సంఘ సభ్యులను గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉందని సీఎంను కలిసి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు అవసరం

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



నిజామాబాద్ సిటీ: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్



డిచ్‌పల్లి: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ట్రాఫిక్ ఏసిపి

అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తతో కూడిన ముందు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హితవు పలికారు. అగ్ని ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను, గోడప్రతులను కలెక్టర్ శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన క్యాంప్ ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తులు గోదాల్లో, షాపింగ్ మాల్‌లో ప్రమాదాలు జరగకుండా యజమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈనెల 14 నుంచి 20వరకు వారం రోజులపాటు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను అగ్నిమాపక శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక కేంద్రం అధికారి మురళీ మనోహర్ రెడ్డి, ఏడీఎఫ్ఓ భీమ్ ప్రణబ్, నర్సింగ్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్కొండ : మండల పరిధిలో అగ్నిమాపక వారోత్సవాలను ఈనెల 14నుంచి ప్రారంభిస్తున్నామని అగ్నిమాపక శాఖ హెడ్ కానిస్టేబుల్ శేఖర్ శనివారం తెలిపారు. ముంబైలో 80 ఏళ్ల క్రితం జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో మృతిచెందిన అగ్నిమాపక సిబ్బంది జ్ఞాపకార్థం ప్రతిఏటా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20 వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వారోత్సవాల్లో అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

డిచ్‌పల్లి : అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తతో కూడిన ముందు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ట్రాఫిక్ ఏసిపి నారాయణ అన్నారు. అగ్ని ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను, గోడప్రతులను ట్రాఫిక్ ఏసిపి నారాయణ, డిచ్ పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. మల్లేష్ తో కలిసి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇంచార్జీ సురేష్, వేణు, జైపాల్, సతీష్, తిరుపతి, మోహన్, కె. అనంత్ రాజ్, షేక్ అయూబ్, తదితరులు పాల్గొన్నారు.

ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

- ప్రమాదవశాత్తు తలకు గాయమవడంతో కోమాలోకి వెళ్లిన సిరికొండ వాసి
- చికిత్స పొందుతున్న బాధితుడు

నవతెలంగాణ-ధర్పల్లి



చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు

నిరుపేద కుటుంబానికి పెద్దకష్టం వచ్చింది. అసలే పేద కుటుంబం. రెక్కాడితే డొక్కా నిండని కుటుంబం, చిన్న పిల్లలతో నెట్టుకొస్తున్నారు. సిరికొండ మండల కేంద్రంలో కూలర్,టివిలు రిపేరింగ్ చేస్తూ వస్తున్న కొద్దిపాటి ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న కుటుంబానికి తీరని కష్టం వచ్చింది. గత సోమవారం పక్కనే ఉన్న గడ్కోల్ గ్రామంలో కూలర్ రిపేరు చేసి తిరిగి వస్తున్నాడు. మిట్ట మధ్యాహ్నం తనకు తాను తాళ్ల రామడుగు గ్రామ సమీపంలో రహదారి పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొనడంతో తలకు బలమైన గాయమైంది. మధ్యాహ్నం ఎండా తీవ్రత ఉండటంతో రహదారి వెంట ప్రజల రాకపోకలు లేక సుమారు గంట సమయం వరకు క్షతగాత్రుడు ,ప్రమాద స్థలంలోనే కొట్టుమిట్టాడుతూ ఉన్నాడు. చివరకు రహదారి వెంట వెళ్లే వారి కంట పడి తెలిసిన వారి సహకారంతో స్థానిక ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స చేసి జిల్లా కేంద్రానికి తరలించారు. కాగా జిల్లా కేంద్రంలోని ఓప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తల భాగంలో బలమైన గాయం వల్ల తక్షణమే ఆపరేషన్ చెయ్యాలని వైద్యులు తెలుపగా చేసేదేమి లేక ఇరుగు పొరుగు వారి సహకారంతో ఆపరేషన్ చేయించారు. అయినప్పటికీ క్షతగాత్రుడు కోమాలోకి వెళ్లినట్లు, బతకడానికి భరోసా లేదని వైద్యులు చెప్పారని కుటుంబీకులు రోదిస్తూ తెలిపారు. ఆపన్న హస్తం కొరకు ఎదురు చూస్తున్నారు. కుటుంబానికి ఉన్న పెద్ద దిక్కు ప్రమాదంతో ఆసుపత్రి పాలవడంతో కుటుంబం వీధిన పడ్డట్లు అయిందని తెలుసుకున్న బాధితుని చిన్నప్పటి మిత్రులు కొంత మేర ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు. అయినప్పటికీ ఆసుపత్రి ఖర్చులు సుమారు 10 నుండి 12 లక్షల వరకు ఖర్చు ఉంటుందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దాతల సహకారం కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. తమ నాన్నకు కాపాడండని బాధితుని కుమారులు సమీప బంధువులను రోదిస్తూ కోరడం చూపరులను కంటతడి పెట్టిస్తుంది. కన్న తండ్రికి వచ్చిన కష్టం చూసి చిన్నారులు విలవిల లాడుతున్నారు. దాతలు ఆదుకోవాలని వేడుకుంటున్నారు. అస్ఘర్ అలీ సయ్యద్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అకౌంట్ నంబర్ 62059037453, ఐఎఫ్ఎస్‌సీ, ఎస్‌బీఐఎన్ 0021584, బ్రాంచ్ సికింద్రాపూర్, కాగా ఫోన్ పే నంబర్ 9573338797కు దాతలు సహాయం అందించి ఓ నిండు ప్రాణాన్ని కాపాడాలని కుటుంబీకులు వేడుకుంటున్నారు.

అవినీతిపరులకు మరణ శిక్ష విధించాలి

- 'లంచం అవినీతి యాత్ర' చేపట్టిన అనిల్
- భారత శిక్షాస్మృతి చట్టంలో మార్పులు తేవాలి



లంచం ఇవ్వొద్దని బ్యానర్‌తో అనిల్

నవతెలంగాణ-బాల్కొండ

లంచగొండితనాన్ని నిర్మూలించడానికి మద్దినేని అనిల్ కుమార్ అనే వ్యక్తి "లంచం అవినీతి యాత్ర"అనే పేరిట పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర శనివారం బాల్కొండ మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ దేశంలోని లంచగొండి ప్రభుత్వ ఉద్యోగులను, వారు చేస్తున్న లంచగొండితనాన్ని ప్రోత్సహించే వారి కుటుంబ సభ్యులను, లంచగొండి బినామీలకు భారత శిక్ష శిక్షాస్మృతిలో మార్పులు చేసి చట్ట ప్రకారం మరణశిక్ష విధించాలని అన్నారు. దేశాన్ని కొల్లగొడుతున్న బడా బాబులను దేశ ఖనిజ సంపదను అవినీతిమయంగా దోచుకుంటున్న వారిని శిక్షాస్మృతిలో మార్పులు చేసి చట్ట ప్రకారం వారిని చంపేద్దాం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యాత్ర ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రారంభించానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇడుపులపాయ వరకు సుమారు 950 కిలోమీటర్లు అవినీతి లంచం నిర్మూలన యాత్ర చేస్తున్నానని ప్రజలందరూ యాత్రకు సహకరించాలని కోరారు. లక్షల కోట్ల రూపాయల ప్రజల సొత్తును నొక్కేసి నిద్రపోతున్న లంచగొండులను ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. భారత శిక్షాస్మృతి చట్టంలో మార్పులు ప్రవేశ పెట్టుటకు పార్లమెంటు సభ్యునిగా పోటీ చేస్తున్నానని తెలంగాణలోని ఖమ్మం పార్లమెంటు నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ పార్లమెంట్ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తానని అన్నారు.

మేడే స్ఫూర్తితో మోడీని గద్దె దింపుదాం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మేడే స్ఫూర్తితో మోడీని గద్దె దింపుదాం అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో మేడే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వై.ఓమయ్య మాట్లాడుతూ.. కార్మిక హక్కులకై పోరాడి సాధించిన 138వ మేడేను ఏఐటీయూసీ అనుబంధ సంఘాల కార్మిక వర్గం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో 104 సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించిన చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని, ఈ దేశ నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడంతో పాటు అంబానీ, ఆదాని లాంటి వ్యాపార సంస్థలకు చేయూతనిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తున్నారని విమర్శించారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయకుండా, కనీస వేతనాల చట్టాన్ని పునరుద్ధరించకుండా, నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతూ ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నారని అన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న 50 కోట్ల మంది కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావడంలో విఫలమయ్యారని ప్రజలు కార్మికులు సమస్యలపై దృష్టి మళ్లించడానికి మతం పేరుతో రాముడి పేరుతో ప్రజల ఆలోచనలు తప్పుదారి పట్టించి ప్రజల సంపదను పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తున్న మోడీని ఇంటికి పంపితే తప్ప భారతదేశం బాగుపడే పరిస్థితి లేదని అన్నారు. మేడే స్ఫూర్తితో ఈ దేశ కార్మిక వర్గం మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి నర్సింగరావు నాయకులు హనుమాన్లు, అనిల్, దేవేందర్, చక్రపాణి, సాయిలు, భాగ్యలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలపండి

- నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్
- కోదండ రాముడు గండి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి మండలం, బండలింగాపూర్ కోదండరాముడి గండి హనుమాన్ ఆలయ ఆవరణలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, స్థానిక జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్సీ వీజీ గంగాధర్ గౌడ్ గార్లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలని ప్రజలను కోరారు. అనంతరం వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో ఇబ్రహీంపట్నం నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం జగిత్యాల నియోజకవర్గం రాయికల్ మండల కేంద్రంలో లక్ష్మీ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. రాయికల్ మండల్, టౌన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు , మాజీ ఎమ్మెల్సీ వీజీ గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.

సైన్స్ ఫలాలు సామాన్యుడికి అందాలి

- డాక్టర్ రామ్మోహన్‌రావు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



పుస్తకాన్ని అందజేస్తున్న రామ్మోహన్‌రావు

సైన్స్ ద్వారా అందిన ఫలాలు సామాన్యునికి అందాలనేదే తన తపన అని జన విజ్ఞాన వేదిక జాతీయ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్‌రావు అన్నారు. శుక్రవారం రాత్రి కేంద్ర గ్రంథాలయంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆయన రాసిన మీరు కుశలమేనా అనే పుస్తకానికి గాను పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నాగసూరి గౌరమ్మ సంజీవయ్య కీర్తి పురస్కారాన్ని అందచేసిన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ మనుగడకు సైన్స్ మూలమని, ప్రశ్నయే ప్రగతికి ఆధారమని అన్నారు. ఈ సందర్భంగా జేవీవీ సంస్థకు, సన్మానించినప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభకు అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు కోయెడి నర్సింలు మాట్లాడుతూ సైన్సుపై ప్రజల్లో, విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ సభలో ఐఎంఎ అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్ రావు, శ్రీశైలం మాట్లాడుతూ.. వారు అందరికి ఆదర్శమని, భార్యభర్తలిద్దరూ వైద్య, ఆరోగ్య రంగాల్లో చాలా కృషి చేశారన్నారు. జేవీవీ రాష్ట్ర అధక్షులు నర్రా రామారావు మాట్లాడుతూ వారు రాసిన పుస్తకాన్ని పరిచయం చేస్తూ, జేవీవీ లో సైన్సు, సామాజిక, సాంఘీక రంగాల్లో చేసిన కృషిని వివరించారు. వారి బాగాస్వామి డాక్టర్ జహని నెహ్రూ మాట్లాడుతూ.. సైన్సు, సామాజిక సేవ కార్యక్రమాల్లో తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. రామ్మోహన్ రావు, డాక్టర్ సూరి, డాక్టర్ కవిత రెడ్డి, డాక్టర్ రాంచందర్, డాక్టర్ వినోద్ కుమార్ డాక్టర్ వెంకట్, ప్రముఖ కవి చందన్ రావు మాట్లాడుతూ వారుచేసిన కృషికి పద్మ శ్రీ ఇవ్వవచ్చని అంటూ అభినందించారు. మంద్రు శ్రీనివాస్, రాజశేఖర్‌తోపాటు అనేక మంది సన్మానించారు. జేవీవీ నాయకులు సంజీవరెడ్డి ఆహ్వానించగా, రామకృష్ణ వందన సమర్పణతో సభ ముగిసింది.

డిసిసి ఉపాధ్యక్షుడిని పరామర్శించిన షబ్బీర్ అలీ

నవతెలంగాణ-భిక్కనూర్

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ భిక్కనూర్ మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చంద్రకాంత్‌రెడ్డికి సూచనలు చేశారు. షబ్బీర్ అలీ వెంట టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, మండల అధ్యక్షులు భీమ్‌రెడ్డి, గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, విడిసి ప్రెసిడెంట్ సూర్యకాంత్ తదితరులున్నారు.



చంద్రకాంత్‌రెడ్డిని పరామర్శిస్తున్న షబ్బీర్ అలీ

రవాణా శాఖ మంత్రిని కలిసిన కోటగిరి కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కోటగిరి

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను అధికారిక నివాసంలో శనివారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, డిసిసి డెలిగేట్ కోటగిరి ఎంపీటీసీ కొట్టం మనోహర్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గంధం పవన్ కుమార్, బర్ల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

కళవిహీనంగా పల్లె ప్రకృతి వనాలు

- వాటి నిర్వహణలో నిర్లక్ష్యం
- పట్టించుకునే నాథుడే లేరు

నవతెలంగాణ-బోధన్

పల్లె ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేదదీరడానికి గత ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామంలో పంచాయతీకి సంబంధించిన స్థలాల్లో వేల రూపాయలు ఖర్చు చేసి పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. అంతవరకు బాగానే ఉన్నా.. నేడు వాటి నిర్వహణ పట్టించుకోకపోవడంతో చెత్త చెదారం నిండి కళావిహీనంగా మారాయి. వాటిని నామమాత్రంగా ఏర్పాటు చేసిన పంచాయతీ పాలకులు చేతులు దులుపుకున్నారు. పల్లె ప్రకృతివనంలో పూల మొక్కలు, పండ్ల మొక్కలు, నీడనిచ్చే చెట్లు పెంచితే అవి ఉపయోగకరంగా ఉండేవి కానీ, ఏదో పనికిరాని మొక్కలు పెంచి వదిలేశారు. దాంతో అవి నేడు ఎవరికి ఉపయోగపడకుండా మారాయి. కొన్ని గ్రామాలలో కనీసం వాటిలో నడవడానికి కూడా సంబంధం లేకుండా ఇష్టారీతినా మొక్కలు నాటారు.



ఖండ్‌గాం గ్రామంలో పల్లె ప్రకృతివనంలో ఎండిపోయిన మొక్కలు



అస్తవ్యస్తం.. నిర్వహణలో నిర్లక్ష్యం..

బోధన్ ఉమ్మడి మండలంలో ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు ఏ గ్రామంలో చూసిన నిరుపయోగంగా మారాయి. సాలూరా గ్రామంలో పిహెచ్‌సీ పక్కన ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం చెత్త చెదారంతో, చెట్ల ఆకులతో నిరుపయోగంగా తయారైంది. కనీసం అందులో కూర్చోవడానికి, మనిషి తిరగడానికి కూడా అనుకూలంగా లేదు. రాంపూర్ గ్రామంలో ఊరికి చివరన ఉండడంతో గ్రామస్తులకు అనుకూలంగా లేకుండా పోయింది. నాగన్‌పల్లి గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న దానిని ఎవరూ పట్టించుకునే వారు లేరు. పాతసాలంపాడ్ గ్రామంలో చెరువుగట్టు పక్కన పూల మొక్కలతో బాగానే కనిపిస్తున్నా గేటుకు తాళం వేసి ఉండడం వలన అది ఎవరికి ఉపయోగకరంగా లేకుండా పోయింది. సాలంపాడు క్యాంప్ గ్రామంలో వైకుంఠధామం పక్కనే పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. ఇది కూడా గ్రామానికి దూరంగా ఉండడంతో ఎవరికి అనుకూలంగా లేకుండా పోయింది.బోధన్ మండలానికి మారుమూల గ్రామమైన ఖండ్‌గాం గ్రామంలో గ్రామానికి సరిహద్దు మంజీరా నది ఒడ్డున పల్లె ప్రకృతివనం ఏర్పాటు చేయడం తో దాన్ని కనీసం పంచాయతీ నిర్వాహకులు కన్నెత్తి చూడడం లేదు. దాంతో పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కలు పూర్తిగా ఎండిపోయి మోడు వారి పోయాయి. గ్రామానికి దూరంగా ఉండడంతో పట్టించుకునే వారే లేరు. ఇలా ఐదేళ్లపాటు ప్రజాప్రతినిధులుగా చలామణి అయిన వారు కనీసం వాటిని పట్టించుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా ఏ గ్రామంలో చూసిన పల్లె ప్రకృతి వనాలు గ్రామస్తులకు పనికి రాకుండా పోయాయి. కనీసం వాటిలో నీడనిచ్చే చెట్లు లేకుండా పోవడంతో అటువైపు వెళ్లడానికి గ్రామస్తులు ఆసక్తి చూపడం లేదు. వేల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలను పంచాయతీ వారు నిర్వహణ సక్రమంగా చేయకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. అధికారులు ఇప్పటికైనా పట్టించుకొని వేసవికాలంలో అవి సేదదీర్చేలా వాటిని అనుకూలంగా మార్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్ షాక్‌తో రెండు మేకలు మృత్యువాత

నవతెలంగాణ-వర్ని

మండలంలోని కూనీపూర్ గ్రామంలో విద్యుత్ షాక్‌తో రెండు మేకలు మృత్యువాతపడ్డాయి. ఈ రెండు మేకలు ప్యాట్ల కిష్టయ్యకు చెందినవి. సుమారు రూ.15వేల ఆస్తి నష్టం వాటిల్లినట్టు కిష్టయ్య పేర్కొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత



పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామం నుంచి కంచర్ల వైపు వాహనంలో వెళ్తున్న 15.03 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ కిష్టయ్యకు సమాచారం అందించారు. బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించి వాహనంపై అక్రమ బియ్యం తరలిస్తున్న రాజశేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. అక్రమ పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తే కేసు నమోదు చేసి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బూర్గుల్ మాజీ సర్పంచ్ శివాజీరావుకు పరామర్శ



మాజీ సర్పంచ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని బూర్గుల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ శివాజీ రావు భార్య లక్ష్మిభాయి గురువారం మృతి చెందగా.. వారి నివాసంలో శివాజీ రావును మాజీ ఎమ్మెల్యే సురేందర్ కలిసి ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట గాంధారి ఎంపీపీ రాధాబలరాం నాయక్, జడ్పీటీసీ శంకర్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శివాజీ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్డి రాజులు, గాంధారి మాజీ ఉపసర్పంచ్ కొమ్ముల రమేష్, కరక్‌వాడీ తాజా మాజీ సర్పంచ్ చందర్ రావు, సోమ్లా నాయక్ తాండ తాజా మాజీ సర్పంచ్ జీవన్, మాజీ సర్పంచ్ కిషన్, బూర్గుల్ గ్రామ పార్టీ అధ్యక్షులు భాస్కర్, జాదవ్ రవి, కృష్ణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలకు గ్రీన్ నెట్ ఏర్పాటు



మొక్కలకు ఎండ తగలకుండా గ్రీన్‌నెట్ ఏర్పాటు చేసిన దృశ్యం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని మౌలాలి తాండ గ్రామంలో హరితహారంలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీకి ఎండ తగలకుండా గ్రీన్ నెట్ ఏర్పాటు చేసినట్టు గ్రామ కార్యదర్శి రజిత పేర్కొన్నారు. నర్సరీలో ఉపాధి హామీ కూలీల చేత ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో వాటికి నీటిని అందిస్తూ సంరక్షిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

చెరువును తలపిస్తున్న రోడ్డు

- ఇబ్బంది పడుతున్న వాహనదారులు, ప్రజలు
- ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిలిచిపోయిన వర్షపు నీరు



బురదమాయంగా మారిన రోడ్డు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు కురిసిన వర్షానికి నీరు నిలిచిపోవడంతో చెరువును తలపిస్తుంది. లింగంపేట్ గ్రామానికి వెళ్లేవారు.. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ముందు రహదారి వద్ద నీరు నిలవడంతో దోమలు వ్యాపించి పారిశుధ్యం లోపిస్తోంది. ఆస్పత్రికి వచ్చే గర్భిణులకు, రోగులకు మరిన్ని రోగాలు సంభవించే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు.

మురికి కాలువలోని వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు మురికి నీళ్ల నుంచి వాహనాలను తీసుకెళ్లాల్సి వస్తోంది. గతంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టేటప్పుడు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్య తలెత్తుతుందని ప్రజలు అంటున్నారు. వర్షాకాలం వస్తే వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని, ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

గెలుపోటములపై వాట్సాప్‌లో చక్కర్లు

- అనుకూలంగా ఉంటే ఆనందం
- వ్యతిరేకంగా ఉంటే ఆందోళన
- ఏదేమైనా.. ప్రజల్లో నెలకొన్న ఉత్కంఠ

నవతెలంగాణ-మద్నూర్

వాట్సాప్ గ్రూపుల్లో జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో గెలుపు ఎవరిదనే దానిపై సర్వే నివేదికలు చక్కర్లు కొడుతున్నాయి. ఒక్కొక్క సర్వే ఒకరకంగా చూపించడంతో పోటీ అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. ఒక సర్వేలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తారని, మరో సర్వేలో బిజెపి అభ్యర్థి గెలుస్తారని, ఎవరికి ఎంత శాతం ఓట్లు వస్తాయి అనే దానిపై సర్వేలు తెలుపుతూ వాట్సాప్‌లో చక్కర్లు కొడుతున్నాయి. దాంతో గెలుపోటములపై ఆయా పార్టీ అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది.

ఒక సర్వే కాంగ్రెస్‌కు అనుకూలంగా.. మరో సర్వే బిజెపికి అనుకూలంగా గెలుపు ఓటమిలపై చూపిస్తూ వాట్సాప్‌లో చక్కర్లు కొట్టడంతో జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నిక గెలుపు ఓటములపై ఉత్కంఠ కలిగిస్తున్నాయి. గెలుపెవరిదనేది ఎన్నికలు పూర్తయి.. ఓట్ల లెక్కింపు వరకు వేచి చూడాల్సిందే.

సమాచార హక్కు చట్టం బోర్డు మార్చడంలో నిర్లక్ష్యమే

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం సిద్ధాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంపై ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం బోర్డు గ్రామస్తులను అయోమయానికి గురిచేస్తుంది. ఎన్నో సంవత్సరాల క్రితం గోడపై పెయింట్‌తో రాసిన ఈ బోర్డులో అక్షరాలు కనిపించకుండా పోయాయి. అలాగే బోర్డులో గత కొన్ని సంవత్సరాల క్రితం బోధన్ ఎంపీడీవోగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన దుర్గాప్రమీల రాణి పేరు అలాగే ఉంది. ఆమె తర్వాత ఎందరో అధికారులు ఎంపీడీవోలుగా మారినా.. బోర్డుపై మాత్రం వారి పేర్లను రాయించలేదు. పంచాయతీ అధికారులు తమకెందుకులే అన్నట్లు నిర్లక్ష్యంగా వదిలేశారు. దాంతో బోధన్ ఎంపీడీవో ఎవరో అన్న సందిగ్ధం గ్రామస్తుల్లో నెలకొంది. గ్రామపంచాయతీ తనిఖీలకు వచ్చిన మండల అధికారుల సైతం ఈ సమాచార హక్కు చట్టం బోర్డులను పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి గ్రామపంచాయతీలపై నూతనంగా సమాచార హక్కు చట్టం బోర్డులను స్పష్టంగా ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



బోర్డుపై కనపడని అక్షరాలు

కార్యకర్తలే నా బలం

- ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

కాంగ్రెస్ కార్యకర్తలే నా బలం, నా బలగం అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో మండల గ్రామ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను అత్యధిక మెజారిటీ వచ్చేటట్టు కషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో గ్రామ కాంగ్రెస్ నాయకులకు, కాంగ్రెస్ అనుబంధ సంస్థ నాయకులకు, కార్యకర్తలకు కష్టపడి పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ఓటర్లకు నేరుగా వివరించాలని ఆయన తెలిపారు. మహిళల ఉచిత బస్, ఉచిత కరెంట్, రూ.10లక్షల బీమా సౌకర్యం, రూ.500లకే గ్యాస్ లాంటి పథకాలు ఇప్పటికే అమలు చేశామన్నారు.

10 సంవత్సరాలుగా ఎంపీ బీబీ పాటిల్ ఎల్లారెడ్డి ప్రజలకు చేసింది శూన్యమని, ఎంపి బీబీ పాటిల్ అధ్వర్యంలో ఎల్లారెడ్డి మండల గ్రామాలలో ఎటువంటి అభివద్ధి జరగలేదన్న విషయాన్ని గ్రామ ప్రజలలోకి బలంగా తీసుకుని వెళ్ళాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులతో వ్యక్తిగతంగా రివ్యూ నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, సింగిల్ విండో వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, ఆరిఫ్ ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ నాయకులకు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో శనివారం కామారెడ్డి విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను, గోడ ప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోదాములలో, షాపింగ్‌మాల్‌లో ప్రమాదాలు జరగకుండా యజమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈనెల 14 నుంచి 20వ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను అగ్నిమాపక శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక కేంద్రం అధికారి సయ్యద్ మహమ్మద్ అలీ, లీడింగ్ ఫైర్ మేన్లు రవీందర్‌రెడ్డి, లక్ష్మణ్, ఆపరేటర్లు సాయిబాబా, నరేందర్ రావు, ఫైర్ మేన్లు డి.స్టాలిన్, వై.శ్రావణ్, బి.రమేష్, జలంధర్, వెంకటి, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

- ఏసీపీ బస్వారెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

అగ్ని ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వా రెడ్డి అన్నారు. పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లో గల వస్తువులను అల్మారాలల, సెల్పులలో సక్రమంగా ఉంచుకోవాలని అన్నారు. చిన్న పిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు ఇతర మండే పదార్థాలను అందుబాటులో ఉంచవద్దని చెప్పారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగితే ఎల్లవేళలా నీటిని ఇంట్లో నిల్వ ఉంచుకోవాలని సూచించారు. ఎస్ఎఫ్ఓ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. షాపింగ్ మాల్స్‌లో ఎలక్ట్రికల్ సామాన్లు, ఐఎస్ఐ మార్కు కలిగిన వాటిని మాత్రమే వాడాలని సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే 101 నెంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. అగ్ని ప్రమాద రహిత తెలంగాణ కోసం కలిసి పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎం ప్రకాష్, అనంతరావు, వంశీ, రాజకుమార్, విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏసీపీ బస్వారెడ్డి

ఆక్సిజన్ సిలిండర్ అందజేత



ఆక్సిజన్ సిలిండర్ అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలో పోసానిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సాయిలు తల్లి అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండటంతో ఆక్సిజన్ సిలిండర్ అవసరం ఉండడంతో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్, నారెడ్డి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు నారెడ్డి మోహన్‌రెడ్డికి శనివారం సమాచారం అందించారు. వెంటనే స్పందించి నారెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆక్సిజన్ సిలిండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీకి బిగ్‌షాక్

- కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచులు, సింగిల్‌విండో డైరెక్టర్లు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి (లింగంపేట్)/గాంధారి

ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాంధారి మండలానికి చెందిన పలువురు తాజా మాజీ సర్పంచులు, డైరెక్టర్లు ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గాంధారి పట్టణ తాజా మాజీ సర్పంచ్ సంజీవ్, సొసైటీ డైరెక్టర్ సాయికుమార్ (డిసిబి, డిసిఎం డైరెక్టర్), నాగ్లూర్ మాజీ సర్పంచ్ సతీష్, గాంధారి పట్టణ మాజీ ఎంపీటీసీ రామ కృష్ణరావు, పిఎసిఎస్ డైరెక్టర్ గణపతి, పోచయ్య, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రమేశ్, ఇతర నాయకులు 60 మందికి పైగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మదన్ మోహన్ రావు వారి నిర్ణయం స్వాగతిస్తూ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అధిక మెజారిటీ వచ్చేటట్టు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంపత్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్మేష్, సీతాయిపల్లి శ్రీనివాస్, నియోజకవర్గ మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గాంధారి : కాంగ్రెస్‌లో చేరుతున్న సర్పంచ్ సంజీవ్‌యాదవ్

గాంధారి అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరుతున్నా : మమ్మాయి సంజీవ్ యాదవ్

గాంధారి : గాంధారి మండల అభివృద్ధి కోసమే బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు గాంధారి తాజా మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను కలిసి గాంధారి మండలంలో జరగాల్సిన అభివృద్ధి పనుల కోసం చర్చించానని తెలిపారు. గాంధారి గ్రామంలో సంగం రేవు వంతెన, గాంధారి గ్రామంలో రోడ్డు, డబుల్ బెడ్ రూం ఇల్లు, మొకరం చెరువు సుందరీకరణ, గాంధారి యువత కోసం మిని స్టేడియం వీటన్నింటిపై ఎమ్మెల్యే మదన్‌మోహన్ స్పష్టమైన హామీనిచ్చారని, దాంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు వివరించారు. ఇన్ని రోజులు నాకు బిఆర్ఎస్ పార్టీలో సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, సుమారు 200ల మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

న్యూహౌసింగ్ బోర్డు కాలనీలో చోరీ

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగి అచ్చన్న గారి సాయి రెడ్డి తన కుటుంబ సమేతంగా వినాయకనగర్‌లో నూతనంగా కొన్న ఇంటి గృహప్రవేశానికి వెళ్ళి తిరిగి వచ్చారు. మొదటి అంతస్తులో బెడ్ రూమ్‌లో రాత్రి ఎవరు పడుకోలేదు. ఉదయం లేచిన తర్వాత ఆ బెడ్ రూమ్ తలుపు లోపలినుండి పెట్టి ఉంది. ఆ బెడ్ రూమ్ తలుపు ఎంతకీ తీయకపోయే సరికి అనుమానంతో కిటికీ వైపు వెళ్లి చూడగా దాని కిటికీ తలుపు తెరిచి గ్రిల్ తీసిఉంది. దీంతో అనుమానంతో తలుపు తీసి చూడగా రాత్రి సమయంలో ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు కిటికీలోంచి ఇంట్లోకి చొరబడి ఇంట్లోగల సుమారు 36తులాల బంగారు ఆభరణాలు, లక్ష నగదు రూపాయలను దొంగలించకపోయారని తెలిసింది. వెంటనే నిజామాబాద్ రూరల్ పిఎస్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు పిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వర్షంతో ఆందోళనలో రైతన్నలు

నవతెలంగాణ-ఆర్మూర్


తడిసిపోయిన ధాన్యం

గత కొన్ని నెలల నుండి ఉక్క పోత నుండి తల్లడిల్లుతున్న ప్రజలు శనివారం ఉదయం కురిసిన వర్షంతో కాస్త ఉపశమనానికి లోనయ్యారు. కాగా వరి రైతులపై అకాల వర్షాలు విరుచుకుపడ్డాయి. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంట తడిసి ముద్దయింది. ఆరబోసిన ధాన్యాన్ని రక్షించుకునేందుకు రైతన్నలు నానా అవస్థలు పడ్డారు. కురిసిన వర్షం రైతుల కంట కన్నీరు పెట్టించింది.. పట్టణంలోని పెర్కిట్ నుండి బాల్కొండ వెళ్లే జాతీయ రహదారి శ్రీరాంపూర్ వద్ద వరి ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి. కాగా పట్టణ టిఎస్ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో నీళ్ల నిలవడంతో వచ్చిపోయే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

రైతులు ఆందోళన చెందొద్దు

- ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి
- కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంట మిల్లులకు చేర్చాలి
- ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలి
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు


డిచ్‌పల్లి : మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రైతులు ఏలాంటి ఆందోళన చెందొద్దని, ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతంగా చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట, వెంట రైస్ మిల్లులకు చేర్చాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు ఆదేశించారు. ఇందల్‌వాయి మండలంలోని ఇందల్‌వాయి, తిర్మన్‌పల్లి గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు.

రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను నేరుగా పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ధాన్యానికి తరుగు ఏమైనా తీస్తున్నారా.? అని రైతులను ప్రశ్నించగా, అలాంటిదేమీ లేదని సమాధానం ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియచేయాలని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు, లేదా రాష్ట్ర స్థాయిలో అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్‌కు కూడా ఫిర్యాదులు, సలహాలు, సూచనలు తెలియజేయవచ్చని కలెక్టర్ రైతులకు సూచించారు.

నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంట వెంట లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద సరిపడా సంఖ్యలో హమాలీలు సేవలందించేలా ఏర్పాట్లు ఉండాలని, రైస్ మిల్లుల వద్ద కూడా ధాన్యం లోడ్‌లతో కూడిన లారీలు నిలిచి ఉండకుండా ఎప్పటికప్పుడు ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు.

అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తరలింపులో జాప్యానికి తావులేకుండా చూడాలని, వాతావరణం అనుకూలించిన వెంటనే సాయంత్రం సమయాలలోనూ ధాన్యం నిల్వలు లిఫ్టింగ్ జరిగేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. అకాల వర్షాలను చూసి రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ భరోసా కల్పించారు. తొందరపడి దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని తెలిపారు. వర్షాల వల్ల ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాగా వాతావరణ పరిస్థితుల గురించి రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ముందస్తుగానే వారిని అప్రమత్తం చేయాలని, తద్వారా ఆరబోసిన ధాన్యం తడవకుండా వారు జాగ్రత్తలు చేపట్టేందుకు వీలుంటుందని అధికారులకు సూచించారు.

జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్‌లో 466 కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ జరుపుతున్నామని, ఎక్కడ కూడా తరుగు, కడ్తా వంటివి లేకుండా గట్టి చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉంచామని, ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే రైతులు నేరుగా జిల్లా అధికారుల దృష్టికి తేవచ్చని తెలిపారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. కలెక్టర్ వెంట డీసీఓ ఎస్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ చంద్ర ప్రకాష్, సివిల్ సప్లైస్ డీ.ఎం జగదీశ్, ఇందల్‌వాయి తహసీల్దార్ వెంకట్రావు, ఇందల్‌వాయి సహకార సొసైటీ చైర్మన్ చింతల పల్లి గోవర్ధన్‌రెడ్డి, సిఈఓ ఉప్పల్‌వాయి రతన్, రాంపూర్ సహకార సొసైటీ సిఈఓ నాగరాజ్, డైరెక్టర్ బోక్క గంగాధర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్‌గౌడ్, నాగేశ్వర్‌రావు, బసాప్రబు, రైతులు తదితరులు ఉన్నారు.

ఐకేపీ కొనుగోలు కేంద్రం పరిశీలన

ధర్పల్లి: మండలంలోని హొన్నజిపేటలో కొసాగుతున్న ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని శనివారం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రం నిర్వాహకులతో, గ్రామా రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కేంద్రాంలో ఉన్న వరిని నిర్వాహకులు తడవకుండా తీసుకున్న చర్యలకు అయన ప్రశంశించారు. వరి తూకం వేసిన వడ్లు కొత్త బ్యాగుల్లో 39 కేజీలు మాత్రమే వస్తున్నాయని దింతో ఇబ్బందులు తలెత్తున్నాయని ఏజేసీ దృష్టికి తీసుకెళ్లారు. నిర్వాహకులు దింతో స్పందించిన ఎజెసి కొన్ని సెంటర్ల నిర్వాహకు తన దృష్టికి తీసుకువచ్చారు. చర్యలు తీసుకుంటామని, పాత గన్ని బ్యాగుల్లో 41 కేజీలు వస్తున్నాయని రైస్ మిల్లర్ల వద్ద నుంచి తమకు సరఫరా జరిగే విధంగా చూడాలని నిర్వాహకులు కోరారు. ఇప్పటివరకు 4 వేల 5 వందలకు పైగా 14 లారీల ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వానికి అందించామని నిర్వాహకులు తెలిపారు. మరో 3 నుంచి 4 వేల వరకు నిల్వఉన్నాయని వాటిని వాతావరణం సకరిస్తే మరో వారంలో కొనుగోలులు పూర్తి కానున్నారని ఐకెపి ఎపిఎం సునీత తెలిపారు. కార్యక్రమములో ఐకెపి పిడి సాయగౌడ్, డిసిఓ శ్రీనివాస్‌రావు, ఏర్ పోశన్న, ఏఓ ప్రవీణ్, ఎంపిడిఓ బాలకృష్ణ, తహసీల్దార్ మాలతీ, సిపిఎం సాయిలు, పిఏసిఎస్ కార్యదర్శి గంగనర్సయ్య, ఎపిఎం సునీత, ఎపిఓ వినోద, ఏఈఓ లావణ్య, సిసి శ్రీనివాస్, విఓఏ లతా, స్వప్న, అధ్యక్షురాలు వంగ లావణ్య, లక్ష్మి, పద్మ భవాని, సంధ్యారాణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.


ధర్పల్లి : ధాన్యం వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

ఫోన్ ట్యాపింగ్‌లో పేర్లు బయట పెట్టకపోవడం సిగ్గుచేటు


మాట్లాడుతున్న యాదాగౌడ్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఫోన్ ట్యాపింగ్ విషయంలో ముఖ్య రాజకీయ నాయకుల పేర్లు బయటకు తీయకపోవడం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యధాగౌడ్ అన్నారు. శనివారం టిడిపి కార్యాలయంలో మిడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ విషయంలో చట్టాన్ని కాపాడవలసిన ప్రభుత్వ అధికారులందరూ అందులో భాగం అవ్వడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మారే రాజకీయ నాయకుల కోసం చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయకుండా, చట్టాన్ని దృష్టిలో పెట్టుకొని హుందాగా పని చేయాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్షాలను కనీసం ప్రశ్నించే మాదిరిగ లేకపోవడం, అవసరానికి పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కలేని పరిస్థితి గత ప్రభుత్వంలో చూశామని తెలిపారు. నియంత పాలనలో జరిగిన ఈ వ్యవహారాన్ని ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి అందులో ఉన్న రాజకీయ నాయకులకు శిక్షపడేలా, మరలా ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంబిక సత్యనారాయణ, పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ రెంజర్ల సురేష్, బిజినెస్ అధ్యక్షులు బొబ్బ నరసింహ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెద గంగాధర్ పట్టణ జనరల్ సెక్రెటరీ శంకర్ ముదిరాజ్, అర్బన్ సీనియర్ నాయకులు రాములు, మల్లారెడ్డి, జాఫర్, ఇప్పలపల్లి విష్ణు, హరీష్, బాలకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసపత్రాలు అందుకున్న విద్యార్థులు


ప్రశంసాపత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

నవతెలంగాణ-ఏర్గట్ల

కెనడా దేశం కేంద్రంగా తెలుగుతల్లి, గడుగ్గాయి పత్రిక సంయుక్తంగా నిర్వహించిన 'ఊ కొడతారా బుజ్జాయిలు' కథలు అనే అంశంపై గత వారం క్రితం అంతర్జాల వేదికపై 15 దేశాల నుండి 150 మంది విద్యార్థులు పాల్గొన్న విషయం తెలిసిందే. అందులో తడపాకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అక్షయ, వైష్ణవి, రిషిత, హరిణి, రింశా, సుశాంత్, అయాన్, వరుణ్, విజ్ఞాత్రి అనే విద్యార్థులు చెప్పిన కథలు అలరించడంతో లక్ష్మీ రాయవరపు, శోభ వేదాంతం(కెనడా) విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసినట్లు తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ తెలిపారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జావీద్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, కృష్ణ ప్రసాద్, రాములు, నాగప్ప, రవి, నరేందర్, గంగాధర్, సుజాత, విజయ పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన వేముల అజయ్‌రెడ్డి


పెళ్లికి హాజరైన వేముల అజయ్‌రెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని జీఎస్ఆర్ గార్డెన్‌లో శనివారం జరిగిన బాల్కొండ బీఆర్ఎస్ పార్టీ రైతు విభాగం మండల అధ్యక్షులు ధర్మాయి రాజేందర్ సోదరుడు ధర్మాయి రజినీకాంత్ కూతురు ప్రవళిక వివాహానికి మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సోదరుడు వేముల అజయ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ముప్కాల్, బాల్కొండ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బద్దం ప్రవీణ్ రెడ్డి, ముస్కు భూమేశ్వర్ రెడ్డి, బాల్కొండ ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్, ముప్కాల్ జడ్పీటీసీ బద్దం నర్సవ్వ-నర్సారెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ధ్యానం చేయాలి

నవతెలంగాణ-ముప్కాల్



ఆనందంగా జీవించాలంటే ధ్యానం చేయాలని బ్రహ్మర్షి తటవర్తి వీర రాఘవరావ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం పిరమిడ్ మాస్టర్ జనాబాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధ్యానాత్మ జ్ఞాన కార్యక్రమానికి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నుండి విచ్చేసిన బ్రహ్మర్షి తటవర్తి వీర రాఘవరావ్ హాజరై మాట్లాడారు. శాఖాహారం భుజిస్తూ ధ్యానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 300 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో పీఎస్ఎస్ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు బొడ్డు దయానంద్, పిరమిడ్ మాస్టర్లు అమరవాజి శ్రీనివాస్, ప్రేమ్ సాగర్, సత్యనారాయణ, పోలీస్ గంగాధర్, టీచర్ రాజన్న, తదితరులు పాల్గొన్నారు..

కోటార్మూర్ చౌడేశ్వరి గుడి వార్షికోత్సవం

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని కోటర్మూ రూ చౌడేశ్వరి గుడి 30 వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, కౌన్సిలర్ పొద్దుటూరి మురళీధర్ రెడ్డి తదితరులను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన రైతులు

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని మున్నూరు వాడ కాపు సంఘ సభ్యులు బాల్కొండ కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిక అవుతున్న రైతులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని నమ్మకంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు రైతులు తెలిపారు. కార్యక్రమంలో మున్నూరు వాడ రైతులు, నాయకులు, పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో చేరిన పలువురు

చాయిపే చర్చలో పాల్గొన్న ఎంపీ అరవింద్


మాట్లాడుతున్న ఎంపీ అరవింద్

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపాలిటీ పరిధిలోని మామిడిపల్లిలో నిర్వహించి "చాయ్ పే చర్చ" కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అరవింద్ శనివారం పాల్గొని ప్రజలతో ఇష్టాగోష్టి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు జెస్సు అనిల్ కుమార్, శివ రాజ్ కుమార్, తూర్పు రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఐఐటి, నీట్, ఒలంపియాడ్‌లో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఆర్మూర్


ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

పట్టణ శివారులోని గాంధీ నగర్‌లోగల ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఐఐటీ నీట్ ఫౌండేషన్ ఒలంపియాడ్ పరీక్షల్లో 12 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి నగదు బహు మతులు కైవసం చేసుకున్నట్టు పాఠశాల కరస్పాండెంట్ మానస గణేష్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి మల్లారెడ్డి యూనివర్సిటీ హెడ్ ఆఫ్ మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ డాక్టర్ శ్రీనాథ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ లిడియా ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో ఉన్నత విద్యలో ఉపయోగపడే ఐఐటి, జేఈఈ, నీట్ లాంటి పోటీ పరీక్షల కాన్సెప్ట్‌ను పాఠశాల స్థాయిలో అందించడం అవశ్యం అయిందని అన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ లిడియా మాట్లాడుతూ.. విద్యార్థులు బట్టి విధానానికి స్వస్తి చెప్పి కాన్సెప్ట్‌ను అర్థం చేసుకొనే విధానం అవలంభించినప్పుడే పోటీ ప్రపంచంలో నెగ్గుతారని అన్నారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎస్ కె కె ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ వారి సర్టిఫికెట్లు, నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాలనాధికారిణి పద్మ, పాఠశాల ఇంచార్జ్ శ్రుపన్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రేమ పెళ్లి చేసుకొని మోసం చేశాడు

- కులం తక్కువని అబార్షన్ చేయించారు
- న్యాయం చేయాలని బాధితురాలి ఆవేదన



మాట్లాడుతున్న బాధితురాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆరు నెలల క్రితం ప్రేమ పేరుతో పెళ్లి చేసుకొని ప్రెగ్నెంట్ చేసి అనంతరం కులం తక్కువ అని వదిలేశారని నిజామాబాద్ రూరల్ మండలం కొండూర్ గ్రామానికి చెందిన మదాస్తు విఘ్నేశ్వరి అన్నారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్‌లో శనివారం కుటుంబ సభ్యులతో బాధితురాలు విఘ్నేశ్వరి మీడియా సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. ఒకే గ్రామానికి చెందిన దీపక్‌తో సంవత్సరం నుంచి ఫోన్ మెసేజ్ ద్వారా ఏర్పడిన పరిచయం ప్రేమగా మారిందదన్నారు. హైదరాబాద్ లో అపోలో ఫార్మసీలో పని చేస్తున్న తన వద్దకు దీపక్ వచ్చి అపోలో లో ఉద్యోగంలో చేరడంతో పాటు తనను పెళ్ళి చేసుకుంటానని చెప్పడంతో నమ్మి మోసపోయానని అన్నారు. ఒకే ఊరు వాళ్ళం కదా మా అమ్మ నాన్నలను ఒప్పిస్తానని చెప్పడంతో ఇద్దరు మధ్య పరిచయం మరింత పెరిగిందని, వాళ్ళ అక్క సంధ్య, భావ రాజుకు పరిచయం చేసి పెళ్లి చేసుకోబోతున్నానని అమ్మానాన్నలకు ఒప్పించాలని దీపక్ చెప్పారని అన్నారు. అక్క బావలు అభ్యంతరం చెప్పకపోవడంతో దీపక్‌ను పూర్తిగా నమ్మానని తెలిపారు. 2023 అక్టోబర్ 17 న హైదరాబాద్‌లోని బల్కంపేట్ ఎల్లమ్మ గుడిలో పెళ్లి చేసుకున్నామని అన్నారు. 2024 జనవరి 5న ప్రెగ్నెంట్ కావడంతో మాయ మాటలు చెప్పి అబార్షన్ చేయించారని ఆమె వివరించారు. మార్చ్ 20వరకు నాతో ఉన్న దీపక్ ను వాళ్ళ అక్క, తాతయ్య బాబాయ్ వచ్చి తననుంచి వేరు చేశారని అన్నారు. ఈ విషయాన్ని ఏప్రిల్ 2న రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశానని ఇప్పటి వరకు పోలీస్ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. న్యాయం చేసి తన భర్తతో ఉండేలా చూడాలని వేడుకున్నారు. సమావేశంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నలంద పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

నవతెలంగాణ-ఆర్మూర్



గ్రాడ్యుయేషన్‌డేలో పాల్గొన్న విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి నలంద ప్రీ స్కూల్‌లో శనివారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రీ స్కూల్ స్థాయి విద్య పూర్తిచేసుకుని ఒలంపియాడ్ స్కూల్‌లోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ కాన్వకేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో యాజమాన్యం మెమొంటోస్, సర్టిఫికెట్స్ అందించారు. కార్యక్రమంతో పాటుగా ప్రీ స్కూల్ విద్యార్థులకు కిడ్స్ ప్లే జోన్ ను కూడా మున్సిపల్ కౌన్సిలర్ మేడిదాల రవి గౌడ్ , కోన పత్రి కాశీ రాం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ విద్యా సంవత్సరం ఎస్ఏ-2 పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రీస్కూల్ విద్యార్థులకు మెమొంటోస్ సర్టిఫికెట్స్ అందించారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రీ స్కూల్ టీచర్స్‌ను యాజమాన్యం శాలువాతో సత్కరించారు. రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రీ స్కూల్ విద్యార్థుల పుస్తకాలను కూడా ఆవిష్కరించారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ సాధారణంగా కాన్వకేషన్ డే అనేది మనం ఏదైనా డిగ్రీ పట్టా అందుకున్నప్పుడు నిర్వహించుకునే కార్యక్రమం అలాంటిది మా పాఠశాలలో ఈ కాన్వకేషన్ డేట్ ప్రీ స్కూల్ స్థాయిలోనే నిర్వహించి విద్యార్థులు ఇప్పటి నుండే మన జీవితంలో ఉన్న ఆశయాలను ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఈ కార్యక్రమం స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులకు చదివే కాకుండా మానసిక ఉల్లాసానికి ఆటలు కూడా అవసరమని కిడ్స్‌ప్లే జోన్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి పిల్లలకు ఆటలకు ఒక పీరియడ్ ను కేటాయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్, ప్రీస్కూల్ ఉపాధ్యాయినులు అరుంధతి, శ్రావణి, ఫాతిమా, అర్షియా, మమత, శృతి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-భిక్కనూర్

వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన బాల్ రెడ్డికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, ఎంపీపీ గాల్ రెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, భూమయ్య, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన బాల్‌రాజ్

మాజీ విప్‌కు ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి

బీబీపేట్ మండలంలోని మాందాపూర్ గ్రామంలో శ్రీ ఎల్లమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు రావాలని మాజీ విప్ గంప గోవర్ధన్‌కు రైతుబంధు సమితి మాజీ మండలాధ్యక్షులు అంకన్న గారి నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సంఘం ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 21,22,23,24వ తేదీలలో నిర్వహించే ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనాలని ఆయనను కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, ఎంపీపీ బాలామణి, గౌడ సంఘం ప్రతినిధులు వెంకట్ స్వామిగౌడ్, నర్సాగౌడ్, రామాగౌడ్, సతీష్, బాలరాజు, పర్శరాంలు తదితరులు పాల్గొన్నారు.



ఆహ్వానపత్రిక అందజేత

తెలంగాణ తెచ్చిన పార్టీని గెలిపిద్దాం

- కాంగ్రెస్ అంటేనే కరువు
- మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నిజాంసాగర్/ఎల్లారెడ్డి

ఎంపీ ఎన్నికల్లో తెలంగాణను తెచ్చిన పార్టీని గెలిపించుకుందామని, జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి అయిన గాలి అనిల్ కుమార్ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహ్మద్‌నగర్ మండల కేంద్రంలో ఉమ్మడి మండల బీఆర్ఎస్ లీడర్ల ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు భారీగానే ఓట్లు వచ్చాయని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కూడా భారీ మెజారిటీతో గెలుపు సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే అన్నారు. కాంగ్రెస్ అంటేనే కరువు అని ఆయన వ్యాఖ్యానించారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడద్దని అందరికీ అండగా తానుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఉమ్మడి మండలంలోని బిఆర్ఎస్ కార్యకర్తలందరం ఎంపీ అభ్యర్థికి మద్దతు తెలిపి భారీ మెజార్టీని అందిస్తామని మాజి జెడ్పీ చైర్మన్ ధఫెదర్ రాజు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీనిచ్చి అమలు చేయలేదని ఆయన విమర్శించారు. ఆరు గ్యారెంటీల ఊసే లేదని ఆయన అన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే జహీరాబాద్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఎంపీ బీబీ పాటిల్ రెండు పర్యాయాలు గెలిచినా జహీరాబాద్ అభివృద్ధికి నోచుకోలేదని ఆయన అన్నారు. అతని వల్ల బిఆర్ఎస్ పార్టీకి ఎంతో చెడ్డ పేరు వచ్చిందని ఆయన తెలిపారు. అందువలన పార్టీ అధ్యక్షులు కెసిఆర్ పనిచేసే వారిని గుర్తించి నాకు అవకాశం ఇచ్చారని ఆయన అన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి దేశం మొత్తం జహీరాబాద్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోల దుర్గారెడ్డి, మండల అధ్యక్షులు సాధుల సత్యనారాయణ, అచ్చంపేట సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, గున్కులు సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, మల్లూరు సొసైటీ చైర్మన్ కళ్యాణి విఠల్‌రెడ్డి, వివిధ గ్రామ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నిజాంసాగర్ : మాట్లాడుతున్న సురేష్ శెట్కార్

వందరోజుల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదు..

ఎల్లారెడ్డి(లింగంపేట్) : కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని బాన్సువాడ, ఎమ్మెల్యే మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పని తీరుపై ఆయన మండిపడ్డారు. శనివారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని వికేసి ఫంక్షన్‌హాల్లో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలాల బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో అమాయక ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఎటువైపు చూసినా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన పనులే గ్రామాల్లో ప్రత్యక్షమవుతున్నాయన్నారు. పార్టీ నుంచి వెళ్ళిపోయినంత మాత్రాన పార్టీకి నష్టమేం లేదని అసలైన కార్యకర్తలే పార్టీలో ఉన్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగురవేసి తీరుతామన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ నియోజకవర్గానికి కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేశాడని ఆయన గుర్తు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ అసలైన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో ప్రస్తుతం ఉన్నారన్నారు. కార్యకర్తలు పోయినంత మాత్రాన పార్టీకి నష్టం ఏం లేదన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, మాజీ ఎమ్మెల్యే జనార్ధన్‌గౌడ్, ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఏడో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని చీనూర్ గ్రామంలో గల ఎంపియుపిఎస్ పాఠశాల విద్యార్థులు ఏడవ తరగతి విద్యార్థులకు వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఆరవ తరగతి విద్యార్థులు ఏడవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించి గత ఆరు సంవత్సరాలుగా ఏడవ తరగతి విద్యార్థులతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్‌తో పాటు తోటి ఉపాధ్యాయులు శ్రీలత, కిష్టయ్య, శ్రీ గుప్తా, నసీం తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-నిజాంసాగర్

పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో నిర్వహించిన జుక్కల్ నియోజకవర్గ సన్నాహక సమావేశానికి నిజాంసాగర్ బిజెపి మండల నాయకులు బయల్దేరారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఒంటరి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈసారి బీబీ పాటిల్ గెలుపు ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి బాలు, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వజ్జపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని వజ్జపల్లి గ్రామంలో శనివారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాబోయే జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలలో కార్యకర్తలు ఎలా ప్రచారం చేయాలనేది చర్చించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చిన్నన్న, ఉపాధ్యక్షులు గంగాధర్, సోషల్ మీడియా కాట్మండి కమలాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి హరీష్‌రావు, కార్యదర్శి ఒడ్డె గంగాధర్, గంగాధర్, సాయిలు, ఎర్రం నర్సయ్య, శ్రీనివాస్‌గౌడ్, స్వామి, మొగులయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో కరెంగోళ్ల స్వామి జాతర

నవతెలంగాణ-వర్ని

చందూర్ మండలం ఘన్‌పూర్ గ్రామంలో అతి పురాతమైన అటవీ ప్రాంతంలో కొలువైన కరెంగోళ్ళ స్వామి జాతరను గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. స్వామి దర్శనం కోసం భక్తులు పోటీ పడి మొక్కులు చెల్లించారు. జాతరకు పలు గ్రామాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించారు.

ఆలయ వార్షికోత్సవానికి రావాలి

- ఆహ్వాన పత్రిక అందజేసిన ముదిరాజ్ సంఘం సభ్యులు

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 19వ తేదీన పెద్దమ్మ పెద్ది రాజుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శుక్రవారం పాల్గొనాలని కోరుతూ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీకి కామారెడ్డి జిల్లా కేంద్రంలో దోమకొండ ముదిరాజ్ సంఘం పెద్దమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు పున్న లక్ష్మణ్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్దమ్మ ఆలయం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, ఉపాధ్యక్షులు పెద్ద బాలయ్య, ప్రధాన కార్యదర్శి బోయిని సత్యం, కోశాధికారి నర్సింలు, ముదిరాజ్ సంఘం సభ్యులు అబ్రబోయిన రాజేందర్, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్రబోయిన స్వామి, రాజేందర్, సీతారాం మధు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన బోర్గం గ్రామ యువకుడు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామానికి చెందిన మహేష్ భార్య సులోచనకు అత్యవసర ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో అదే గ్రామానికి చెందిన సురకత్తుల గంగాధర్ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారని హిందూ బ్లడ్ డోనార్ మసూద్ పేర్కొన్నారు. ఇండో క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సులోచనకు రక్తం అవసరం కావడంతో రక్తదానం చేయడానికి గంగాధర్ ముందుకు వచ్చారని ఆయన పేర్కొన్నారు. అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన యువకులకు రెడ్‌క్రాస్ సొసైటీ బోధన్ ఏరియా ఉపాధ్యక్షులు అశ్వక్ హైమద్ గంగాధర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

షబ్బీర్ అలీకి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



షబ్బీర్‌అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన ప్రజలు, నాయకులు షబ్బీర్ అలీని కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ నివాసానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం వలన రంజాన్ పర్వదినాన కామారెడ్డికి వచ్చి ప్రజలను నాయకులను కలవలేకపోవడంతో, శనివారం నియోజకవర్గ ప్రజలు, నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున షబ్బీర్ అలీని కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

కామారెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడి నియామకం



నియామకపత్రాన్ని అందజేస్తున్న షబ్బీర్ అలీ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా మహమ్మద్ యాకుబ్ అలీ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం పార్టీ కార్యాలయంలో నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం యాకూబ్ అలీ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బండరాజు నాయకులు పాల్గొన్నారు.

చెత్త కుప్పల తొలగింపెన్నడో..?

- డ్రయినేజీలు తీసి కుప్పలుగా పోసి..
- చెత్తను తరలించకపోవడంతో లోపిస్తున్న పారిశుధ్యం

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ మురికి కాలువల్లోని చెత్తాచెదారాన్ని నెల రోజుల క్రితం తీసి పక్కనే కుప్పలుగా వేశారు. కానీ వాటిని డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉండగా.. అక్కడే వదిలేశారు. దీంతో పారిశుధ్యం లోపిస్తోంది.

పిట్లం గ్రామపంచాయతీ పరిధిలోని ఆయా వార్డులలో అపరి శుభ్రత తాండవిస్తున్నా పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కొన్ని వార్డుల్లో దుర్గంధం వెదజల్లుతున్నప్పటికీ, నామమాత్రంగా అక్కడక్కడ వార్డుల్లో మురికి కాల్వలలో చెత్తాచెదారం తొలగించినా నెల రోజుల నుంచి తొలగింపులో జాప్యం చేయడం వల్ల మురికి కాలువల్లోంచి తీసిన చెత్తాచెదారం మళ్లీ కాలువలలోకి చేరే అవకాశం ఉందని అంటున్నారు. వేలాది రూపాయలు ఖర్చు చేసి పనులు చేపట్టినప్పటికీ ఫలితం లేదంటున్నారు. అధికారులు స్పందించి పనులన్నింటిని పకడ్బందీగా చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



మురికి కాలువల పక్కన చెత్త

అభివృద్ధి కోసం.. తోడుకై జీవం పోయండి..

- గల్లీలో బీఆర్ఎస్‌ను ఓడించాం.. ఢిల్లీలో బిజెపిని ఓడిద్దాం..
- కులమతాలకు అతీతంగా భవిష్యత్తు కోసం ఓటేద్దాం
- బిజెపి రైతులకు రుణమాఫీ చేయకుండా కార్పొరేటర్లకే రుణమాఫీ
- అభివృద్ధి చేయని అరవింద్‌ను రిజెక్ట్ చేద్దాం
- మైనార్టీలు ఓట్లేసి మెజార్టీ ఇవ్వాలి - ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి
- బీఆర్ఎస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, నాయకులు, మైనార్టీలు కాంగ్రెస్‌లో చేరిక



మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-నవీపేట్

నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తనకు తోడుగా జీవన్ రెడ్డిని గెలిపించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డితో కలిసి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గత పదేండ్లలో విద్యా, వైద్యం, వ్యవసాయం, మహిళలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని అందుకే గల్లీలో బిఆర్ఎస్‌ను ఓడించామని ఇక ఢిల్లీలో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని అన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు, కుటుంబానికి 15 లక్షలు ఇస్తానని చెప్పిన బిజెపిని ప్రజలు ప్రశ్నించాలని అన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని బిఆర్ఎస్ పాలకులు భూముల దోపిడి కోసం ధరణి తీసుకొచ్చారని ఈ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తనకు తోడుగా జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మైనార్టీలు అత్యధిక శాతం కాంగ్రెస్‌కు ఓట్లేసి మెజార్టీ ఇవ్వాలని అన్నారు.

రైతులకు రుణమాఫీ చేయకుండా కార్పొరేటర్లకే రుణమాఫీ : జీవన్‌రెడ్డి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తే సోమరిపోతులు అవుతారని చెబుతూ అంబానీ, ఆదాని లాంటి కార్పొరేటర్లకు లక్షల కోట్ల రుణమాఫీ చేస్తుందని అన్నారు. గతంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని గుర్తు చేశారు. రైతు బిడ్డ అయిన తనకు రైతుల కష్టాలు తెలుసని అన్నారు.

తనను గెలిపిస్తే బోధన్ షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభిస్తానని, పసుపు రైతులకు క్వింటాలుకు 15వేల రూపాయల మద్దతు ధర, బోధన్- బీదర్ రైలు ప్రారంభిస్తానని గల్ఫ్ కార్మికులకు విద్య, వైద్యం, ప్రభుత్వ సంక్షేమ పథకా లను అందిస్తానని హామీ ఇచ్చారు. ఐదేళ్లలో ఐదు రూపాయల అభివృద్ధి చేయని అరవింద్‌ను ఓడించా లని షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తానని మోసం చేసిన బీఆర్ఎస్‌ను బొంద పెట్టాలని అన్నారు. అంతకుముందు బిఆర్ఎస్ ఎంపీపీ సంగెం శ్రీనివాస్, ఎంపీటీసీ సతీష్, మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, నాయకులు, మైనార్టీలు, మహిళలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ముత్యాల సునీల్ కుమార్, తాహెర్ బిన్ హందాన్, అరికెల నర్సారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బుచ్చన్న, మాజీ ఎంపీపీ రాజేందర్ కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ మండల స్థాయి కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఇందల్‌వాయి మండల కేంద్రంలోని గంగపుత్ర ఫంక్షన్‌హాల్‌లో ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు గ్రామంలోని గంగపుత్ర ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి కార్యకర్తల సమావేశం, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికల కార్యక్రమాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.. ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా.. మరో ఇద్దరు గాయాల పాలైనట్లు ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు. ఎస్సై, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇందల్‌వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామ శివారులోని స్టోన్ క్రషర్‌లో పనిచేస్తున్న నరేందర్, ఆశిష్, బబ్లు అనే ముగ్గురు కార్మికులు స్టోన్ క్రషర్‌కు చెందిన పికప్ వాహనంలో డీజిల్ తెచ్చేందుకు పెట్రోల్ బంకుకు వెళ్లే క్రమంలో గంగారం తండా వద్ద ముందర ఉన్న లారీని అతివేగంతో ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. గాయాలైన వారందరినీ టోల్ ప్లాజా హైవే అంబులెన్స్, 104అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించగా బబ్లు (45) చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడు. అతనికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పొలాల్లో నెమళ్లు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని రెంజల్ గ్రామ శివారులో పంట కోతలు పూర్తి కావడంతో నెమళ్లు సంచరిస్తున్నాయి. వేసవికాలం ప్రారంభం కావడంతో పంట పొలాల్లోనున్న నీటితో దాహం తీర్చుకుంటున్నాయి.

